Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 3 Issue No :3 | ఆదివారం Sunday | డిసెంబర్ 21, 2025 21 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అభివృద్ధి యాజ్ఞానికి రాక్షసుల్లా
# అడ్డుపడుతున్నారు

- రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా?
- ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి
- వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి జిల్లా :

తాళ్లపాలెం రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు...ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.







ముందుగా పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము.

2 లో

## రౌడీయిజం చేస్తే..
# యోగీ బాట పడతాం
### కాలుకు కాలు..చేయికి చేయి తీస్తాం

- రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం
- ప్రజల కోసం కూటమిగా కలసి సాగుతున్నాం
- మీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు
- వైకాపా నేతలకు డిప్యూటి సిఎం పవన్ ఘాటు హెచ్చరిక
- పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుం దంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు.

2 పేజీలో..



## గుంటూరు జిల్లా రైల్వే
# డివిజన్ పరిధిలో అభివృద్ధి

- శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై పాత వంతెన కూల్చివేత
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై ఉన్న పాత వంతెనను కూల్చివేసే పనులను ఒక ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు.

2 పేజీలో..

ఈ పనులు పూర్తి కావడానికి 6 రోజుల సమయం పడుతుందని అధికారులు అంచనా వేశారన్నారు. అలాగే, ఫ్లై ఓవర్ నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు. నందివెలుగు వంతెన పనులను త్వరగా పూర్తి చేసి



## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల
# ధాన్యం సేకరణ

- ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

2 పేజీలో..

సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి

## మహా జంగిల్ రాజ్ నుండి ప్రజలకు
# విముక్తి అవసరం
### ప్రధాని మోడీ



ప్రజాభూమి ప్రతినిధి, కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ పాలన (మహా జంగిల్‌రాజ్) నుండి విముక్తి అవసరమని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. గత నెలలో బీహార్ ప్రజలు ఎన్‌డిఎకు భారీ ఆదేశాన్ని ఇచ్చారు. బీహార్‌లో విజయం తర్వాత గంగానది బీహార్ నుండి బెంగాల్‌కు ప్రవహిస్తుందని నేను అప్పుడే చెప్పాను. బీహార్ 20 ఏళ్ల జంగిల్ రాజ్‌ని తిరస్కరించింది. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ ప్రజలకు ఇక్కడ ఉన్న మహా జంగిల్ రాజ్ (మమతాబెనర్జీ మహా ఆటవిక పాలన) నుండి విముక్తి అవసరం అని ఆయన అన్నారు.

శనివారం తాహెర్పూర్ బహిరంగ సభలో మోడీ పాల్గొనాల్సి ఉంది. కానీ దట్టమైన పొగ మంచు కారణంగా ఆయన హెలికాప్టర్ వేదిక వద్దకు చేరుకోలేకపోయింది. దీంతో ఆయన సభకు విచ్చేసిన జనాన్ని ఉద్దేశించి వర్చువల్ ప్రసంగించారు. ముందుగా సభ వద్దకు రాలేకపో యినం దుకు మోడీ టెలిఫోన్ ద్వారా ప్రజల్ని క్షమాపణ కోరారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్ మమతాబెనర్జీ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. అయితే మోడీ రాకను వ్యతిరేకిస్తూ తాహెర్‌పూర్ పరిసర ప్రాంతాల్లో గో బ్యాక్ మోడీ అనే పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఈ సందర్భం గా మోడీ వర్చువల్‌గా మాట్లాడుతూ.. తృణమూల్ కాంగ్రెస్ అక్రమ చొరబాటు దారులను రక్షిస్తోంది. తృణమూల్ 'గో బ్యాక్ మోడీ' అని నినాదాలు చేస్తుంది. కానీ అక్రమ చొరబాటుదారుల విషయంలో మాత్రం మౌనంగా ఉంటుంది అని అన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టిఎంసి మద్దతు లభిస్తోంది. చొరబాటుదారులను గుర్తించకుండా కాపాడేందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎస్ఐఆర్‌ని వ్యతిరేకిస్తోంది అని మోడీ పేర్కొన్నారు.

## పీపీపీపై సంతకం ఢిల్లీలో.. డ్రామా గల్లీలో
# వైసీపీ ద్వంద్వ వైఖరి
### జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నాడు

- కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామా, ఇప్పుడు సంతకాల డ్రామా
- మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ ఖర్చు చేసింది సున్నా
- పీపీపీ అంటే జగన్ కు అర్థం తెలిసి కూడా విషం చిమ్ముతున్నాడు
- సూపర్ సిక్స్‌తో పాటు ఎన్నో పథకాలను అమలు చేశాం
- పీపీపీలో మెడికల్ కాలేజీలను పూర్తి చేసి పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందజేస్తాం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి :

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని రాష్ట్ర మంత్రి బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "ప్రజలను ఏదో ఒక విధంగా తప్పుదోవ పట్టించి 'డైవర్షన్' రాజకీయం చేయాలని ఆయన చూస్తున్నారని, కానీ ప్రజలే ఆయన్ను రాజకీయాల నుండి డైవర్షన్ చేసి ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు.

"మెడికల్ కాలేజీల విషయంలో జగన్ గారివి అన్నీ పచ్చి అబద్ధాలే. మీ ఎంపీలు ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో పీపీపీ మోడల్‌కు మద్దతు తెలుపుతూ సంతకాలు పెడతారు. కానీ మీరు మాత్రం ఇక్కడ గల్లీకి వచ్చి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. పీపీపీ మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో ఈరోజు ప్రజలందరికీ క్లారిటీ ఉందన్నారు. గతంలో కోడికత్తి డ్రామాలు, గులకరాయి డ్రామాలతో ప్రజలను నమ్మించవచ్చని భావించారు. ఇప్పుడు మళ్ళీ 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకానికి తెరలేపారు.

2 లో

## యోగాంధ్ర కార్యక్రమం పై మాజీ సీఎంవి
# తప్పుడు ఆరోపణలు

- రుషికొండ పై ప్యాలెస్ నిర్మించడం వల్ల ప్రతినెల రూ. 25 లక్షల నిర్వహణ భారం పడుతోంది
- ఇది మంచి చేసినట్టు ఎలా అవుతుంది : మంత్రి దుర్గేష్ సూటి ప్రశ్న

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల రుషికొండ ప్యాలెస్ పై చేసిన వ్యాఖ్యలకు మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో యోగాంధ్రపై వందల కోట్లు ఖర్చు చేశారంటూ కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం చూస్తుంటే ప్రజా ఆరోగ్యంపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఉన్న వైఖరి బట్టబయలవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్య రక్షణ కు పెద్దపీట వేస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే రూ. 94 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్కరి జీవనశైలిలో అది ఒక భాగం కావాలని పిలుపునిచ్చామన్నారు.

- మిగతా 2లో..



# లోకేష్‌తో శ్రీనివాసరెడ్డి భేటీ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌తో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యాన 'సోషల్ మీడియా- ప్రస్తుత ధోరణులు' అనే అంశంపై జనవరిలో విజయవాడలో ఫిబ్రవరిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సెమినార్‌కు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో పెరిగిపోతున్న విపరీత ధోరణులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి సెమినార్‌ను ఎపియుడబ్ల్యుజె నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. అలాగే జర్నలిస్టులు



ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్‌ను కలిసిన బృందంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఉపాధ్యక్షులు చావా రవి ఉన్నారు.

# సంపాదకీయం

## గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి !




తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. ముమ్ముందు మరోమారు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిదర్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలిసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల పక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యదికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలిసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళు ,, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలిసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

## అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు...ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు...ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్ర స్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు** : ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ** : 'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి** : గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేశాం. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం %ూజుాూ%కు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉంది. అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తాం. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరాము. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు తెచ్చాం. కేజీ అరకు రూ.10,000కు కొనుగోలు చేశారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చని సీఎం అన్నారు.

**ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది** : కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. %హాభూదీ% ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ %-% నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో %చీూజ% గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

## పీపీపీపై సంతకం ఢిల్లీలో.. డ్రామా గల్లీలో వైసీపీ ద్వంద్వ వైఖరి

గతంలో మిమ్మల్ని నమ్మి మోసపోయామని గ్రహించిన ప్రజలు, ఈసారి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మెడికల్ కాలేజీల ఏర్పాటుపై జగన్ మాటల్లో వాస్తవం లేదని విమర్శించారు. "17 కాలేజీలు తెచ్చానని చెప్పుకుంటున్న జగన్ గారు, వాటి కోసం రాష్ట్రం నుండి పెట్టిన పెట్టుబడి సున్నా. ఖర్చు పెట్టిన రూ.1550 కోట్లు కూడా కేంద్ర నిధులే. కాలేజీలు ఏ దశలో ఉన్నాయి? మీరు చేసిన ఖర్చు ఎంత? అనే విషయాలపై మా ఆరోగ్య శాఖ మంత్రి గారు త్వరలోనే లెక్కలతో సహా మీ ముసుగు తొలగిస్తారని అన్నారు. నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య విద్యను, మెరుగైన వైద్యాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే పీపీపీ మోడల్‌లో కాలేజీలను పూర్తి చేయాలని నిర్ణయించాం. ఈ విషయంలో ప్రధాని మోడీ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్నది ఒక గొప్ప నిర్ణయం. మరి మోడీ చంద్రబాబు తప్పు చేసినట్లా? ప్రజలకు మేలు జరుగుతుంటే దాని మీద కూడా రాజకీయం చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. మేము క్లారిటీగా ఉన్నాం.. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేస్తాం, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం. మీలాగా పరిపాలనను గాలికి వదిలేసే ప్రసక్తే లేదు. పీపీపీ మోడల్ అంటే ఏమిటో మీకు తెలుసు, ఇతర రాష్ట్రాల్లో అది ఎంత సక్సెస్ అయిందో కూడా మీకు తెలుసు. కానీ కేవలం రాజకీయ లబ్ధి కోసమే విషం కక్కుతున్నారు. కాంట్రాక్టర్లను, అధికారులను బెదిరించడం.. ప్రపంచ బ్యాంకుకు ఉత్తరాలు రాసి రాష్ట్రానికి అప్పు పుట్టకుండా చేయడం.. పెట్టుబడిదారులు రాకుండా అడ్డుకోవడం.. ఇదా మీ రాజకీయం? మీరు ఏం చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరు. ఆఖరికి మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరంటే మీ వ్యక్తిత్వం ఏంటో అర్థమవుతోందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అన్ని శాఖలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. "సూపర్ సిక్స్ పథకాలతో పాటు చెప్పని ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఐటీ శాఖ మంత్రి లోకేశ్ గారు దేశవిదేశాలు తిరిగి భారీగా పెట్టుబడులను, పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశాం. రోడ్లపై గుంతలు పూడ్చడం దగ్గర నుండి మహిళా సంక్షేమం వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వివరించారు. "జగన్ గారూ..

మీలాగా మేము పరిపాలనను గాలికి వదిలేయలేదు. రాజధానిని నాశనం చేసి, పోలవరాన్ని పడకేయించి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేసిన చరిత్ర మీది. ప్రజాధనంతో కట్టిన ప్రజావేదికను కూల్చారు, బీసీ భవనాలను, గురుకులాలను పట్టించుకోలేదు. బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. మీ దెబ్బకు ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయి. కానీ మేము మీరు గాలికి వదిలేసిన మెడికల్ కాలేజీలను, టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలైన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. మీలాంటి డైవర్షన్ పాలిటిక్స్ మాకు అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సలహాలు ఉంటే ఇవ్వండి, అంతేగానీ అభివృద్ధిని అడ్డుకుంటూ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మిగిలిపోవద్దు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేసి తీరుతాం, ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందిస్తాం. అధికారంలోకి వస్తాం.. గుడ్డలు ఊడదీసి కొడతాం.. పోలీసులు సముద్రంలో దాక్కున్నా వదిలిపెట్టం అంటూ జగన్ మాట్లాడుతున్నారు. జగన్ గారూ.. ముందు ఆ భ్రమల్లోంచి బయటకు రండి. గతంలో 'నేనే 30 ఏళ్ల ముఖ్యమంత్రిని' అని రొమ్ము విరుచుకుని చెప్పారు కదా.. మరి ప్రజలు మీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఎందుకు ఇవ్వలేదో ఒక్కసారి ఆలోచించుకోండి. మీ పార్టీ ఉనికి కోల్పోయింది, మీ చాప్టర్ క్లోజ్ అయిపోయిందని ఘాటుగా విమర్శించారు. "మీరు చేసేవన్నీ డైవర్షన్ పాలిటిక్స్ అని ప్రజలకు అర్థమైపోయింది. ఆ కోటి సంతకాలకి ఏవైనా ఆధార్ ప్రూఫ్‌లు ఉంటే అవి కూడా జత చేయండి. ఎందుకంటే ప్రజలు మీతో ప్రయాణించడానికి సిద్ధంగా లేరు. మీరు ఎన్ని నాటకాలు ఆడినా, ప్రజలు మీ వైపు తిరిగి చూసే పరిస్థితి లేదన్నారు.

మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో పూర్తి చేసి తీరుతాం. పేద ప్రజలకు నాణ్యమైన విద్యను, అత్యుత్తమ వైద్య సేవలను అందజేస్తాం. ఈ రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. మళ్ళీ మళ్ళీ అధికారంలోకి వచ్చేది కూటమి ప్రభుత్వమే అన్న విషయం గుర్తుంచుకోండని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోకుండా, ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి సహకరించండి. ప్రజల సొమ్ముతో కట్టిన ఆస్తులను కాపాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం మేము పని చేస్తున్నాం. మీ బెదిరింపులకు, డ్రామాలకు ప్రజలు భయపడరని హెచ్చరించారు.

సవిత

## యోగాంధ్ర కార్యక్రమం పై మాజీ సీఎంవి తప్పుడు ఆరోపణలు

అంతే తప్పు సంబంధిత నిధులను దుర్వినియోగం చేశామని ఆరోపించడం సరికాదన్నారు.

రుషి కొండపై రూ.500 కోట్లు ఖర్చు చేసి విలాసవంతమైన రాజప్రాసాదాలను నిర్మించిన జగన్మోహన్ రెడ్డికి ప్రజా ఆరోగ్యం కోసం యోగాంధ్ర ను నిర్వహించడం తప్పు ఎలా అనిపించిందో అర్థం కావడం లేదన్నారు. గంజాయి, డ్రగ్స్ ప్రోత్సహించిన జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆరోగ్యంపై కనీసం బాధ్యత లేదని ఫైర్ అయ్యారు. శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే జగన్ కు ప్రజా ఆరోగ్యం గురించి ఏం తెలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యంతో పాటు వైద్య విద్యను అందించాలని పీపీపీ మోడల్ లో మెడికల్ కాలేజీలు నిర్మించడానికి ముందుకు వచ్చిందని దానిపై రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పిపిపి విధానం గురించి తెలియకపోతే తెలుసుకోవాలని హితవు పలికారు. పేదలకు కార్పొరేట్ వైద్యం దూరం చేయాలని జగన్ ఇవాళ దొరికిన ప్రతీ దారిని ఎంచుకుంటున్నారన్నారు. ఈ క్రమంలో పర్యాటక శాఖకు ఏటా రూ. 7.5 కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే హరిత రిసార్ట్స్ స్థానంలో ఎళీళీషికొండ ప్యాలెస్ ను నిర్మించడం వల్ల రెవిన్యూ కోల్పోందన్నారు. ప్రస్తుతం ప్రతి నెల విద్యుత్ చార్జీలు, నిర్వహణ రూపంలో పర్యాటకశాఖ పై రూ. 25 లక్షల నిర్వహణ భారం పడుతుందని, ఇది మాజీ సీఎం జగన్ నిర్వాకం కాదా అని నిలదీశారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారత దేశమని, అలాంటి ప్రపంచ యోగా దినోత్సవ వేడుకకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అందులోనూ ఉత్తరాంధ్ర వేదిక కావడం ఎంతో అదృష్టంగా భావించామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 3 లక్షల మందిని భాగస్వామ్యం చేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించామని గుర్తు చేసారు. ప్రజల ఆరోగ్యం పట్టని జగన్ రెడ్డి ఇవాళ యోగాంధ్ర కార్యక్రమంపై విషం కక్కుతున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మెచ్చుకున్న గొప్ప కార్యక్రమంపై జగన్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నేరస్థులు, ఖైదీలు, రౌడీలకు అండగా నిలిచే జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను సహించలేక పోతున్నారన్నారు. నాడు గంజాయి వనాలుగా ఉన్న వాటిని నేడు కాఫీ వనాలుగా తీర్చిదిద్ది అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెడుతున్నామన్నారు. ఇన్ని మాటలు మాట్లాడే జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు పెట్టారో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. పిపిపి విధానాన్ని వ్యతిరేకించే జగన్ నాడు 108, 104 సేవలు ఏ ప్రాతిపదికన నిర్వహించారనే విషయం స్పష్టం చేయాలని తెలిపారు. కనీసం జగన్ హయాంలో ప్రజోపయోగ కార్యక్రమాలు ఏం చేశారో వివరించాలని డిమాండ్ చేసారు.. పిపిపి విధానం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్యలో అవకాశాలు పెరుగుతాయన్నారు. అదనంగా 220 సీట్లు పెరగడంతో పాటు 110 సీట్లు కన్వీనర్ కోటాలోనూ పెరుగుతాయన్నారు.. రెండేళ్లలో కాలేజీల నిర్మాణం పూర్తయి దాదాపు 2500 వైద్య సీట్లు పెరుగుతాయని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. జగన్ చేసిన విధానంలో ముందుకు వెళ్తే మరొక 15 ఏళ్లకు కానీ వైద్య కళాశాలలు పూర్తికావని మంత్రి దుర్గేష్ అన్నారు. పిపిపి విధానం వల్ల నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ విధానం ద్వారా యాజమాన్యం ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. 33 ఏళ్ళ తర్వాత భూమితో పాటు నిర్మించిన ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని పేర్కొన్నారు. ఇన్ని మాట్లాడుతున్న జగన్ గడిచిన ఐదేళ్లలో కేవలం ఐదు కాలేజీలని ప్రారంభించడం ఆయన నిస్సహాయతకు అద్దం పడుతోంది అన్నారు. అవి కూడా కేంద్ర నిధులతోనే ప్రారంభించారన్నారు. జగన్ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు కాంట్రాక్టర్ల కు చెల్లించినది రూ.1550 కోట్లు.. 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు అవసరమయ్యే నిధులు మొత్తం రూ.8,480కోట్లు. పీజీ మెడికల్ సీట్లకు అవసరమైన వసతుల నిర్మాణాలకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.700 కోట్లు దారిమళ్లింపు చేసారన్నారు. ఈ 700 కోట్లు పీజీ మెడికల్ సీట్ల కొరకు ఖర్చు చేయలేదు. దీనివల్ల స్పెషలిస్టు డాక్టర్లకు అన్యాయం చేశారని ఫైర్ అయ్యారు. మెడికల్ సీటు పొందిన విద్యార్థి కూటమి ప్రభుత్వంలో రూ.15వేలు ఫీజు చెల్లిస్తే సరిపోయేదన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబీబీఎస్ సీటుకు రూ.12లక్షలు, ఎన్ ఆర్ ఐ సీటుకు రూ.20లక్షలు ఫీజు నిర?యించారు అంటే కన్వీనర్ కోటాలో వున్న సీట్లల్లో 50శాతం ఎంబీబీఎస్ సీట్లను ప్రైవేటీకరించింది జగన్ కాదా తెలపాలని మంత్రి దుర్గేష్ డిమాండ్ చేశారు.

## గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అభివృద్ధి

ఆగస్టు నెలలో ప్రారంభించనున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. పలకలూరు, ఇన్నర్ రింగ్ రోడ్ ఆర్‌ఓబీల నిర్మాణ పనులు ఫిబ్రవరి, మార్చి నెలల్లో మొదలవుతాయని తెలిపారు. గుంటూరు శ్యామలా నగర్ వద్ద ఆర్‌ఓబీ కోసం అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉందని, దీనిపై యజమానులతో చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి చెప్పారు. గుంటూరు శివారులోని మొండిగేటు వద్ద డ్రెయినేజీ వ్యవస్థ కోసం రూ.6 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే, గుంటూరు రైల్వే స్టేషన్ అండర్ పాస్‌లోకి వర్షపు నీరు చేరకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పెమ్మసాని తెలిపారు. తెనాలిలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేందుకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరిక మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని పెమ్మసాని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులతో గుంటూరు జిల్లా రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు. కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## రౌడీయిజం చేస్తే.. యోగీ బాట పడతాం

మొదటి పేజీ తరువాయి

రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణా రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి అంటూ హెచ్చరించారు. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.

# పారిశ్రామిక పథకాలపై అవగాహన పెంపొందించండి

- కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా చేయూతనివ్వండి
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అడుగులేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తితో అందుబాటులో ఉన్న పారిశ్రామిక పథకా లు, కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకునేలా అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.




శనివారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు, చేయిపట్టి నడిపించేందుకు అందుబా టులో ఉన్న అవకాశాలతో పాటు పీఎంఈజీపీ, పారిశ్రామిక అభివృద్ధి విధానం (2024-29), పీఎం విశ్వకర్మ యోజన, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్‌టీఐహెచ్ తదితరాలపై రూపొందించిన ప్రచార సామగ్రిని పరిశీలించారు. ఇగ్నైట్ సెల్‌లో ప్రదర్శించిన నాలుగు ఎంఎస్ఎంఈల ఉత్పత్తుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికత, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు అమలుచేస్తున్న కార్యక్రమాల్లో నిరంతర ప్రగతిని ఎప్పటిక ప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఏడీ ఎస్.బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఆంధ్ర దిశగా వడివడిగా అడుగులు

- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకుందాం
- పోలియో అంతమొందినా అప్రమత్తంగా ఉందాం
- అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ;

సమష్టిగా అడుగులు వేస్తూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకుందామని.. ఈ క్రమంలో ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కృషిచేద్దామని, పోలియో అంతమొందినా అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం విజయవాడ, ఓల్డ్ జీజీహెచ్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, రోటరీ, లయన్స్, ఇండియన్ మెడికల్ అసోసియన్ (ఐఎంఏ) తదితర సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పోలియోను అంతమొందించడం జరిగిందని.. అయితే ముందు జాగ్రత్తగా చిన్నారులకు ఆరోగ్యకరమైన బంగారు భవితను అందించాలనే ఉద్దేశంతో అప్రమత్తంగా ఉంటూ పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న బూత్ స్థాయిలోనూ.. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మునిసిపల్, ప్రజా రవాణా, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారుల సమష్టి కృషితో కార్యక్రమాన్ని నిర్వ హించ నున్నట్లు తెలిపారు. 611 గ్రామీణ బూత్‌లు, 355 అర్బన్ బూత్‌లు, 71 మొబైల్ బృందాలు, 35 ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రత్యేక బృందాలు సేవలందిస్తాయన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఏ ఒక్కరూ మిగిలిపోకుండా 100 శాతం ఇమ్యునైజేషన్ జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. హనుమయ్య (ఐఎంఏ), డా. శ్రీదేవి, డా. శరత్ (ఐఏపీ), డా. చిలకపాటి రామ్ చంద్, డా. శ్యాం ముష్వ, డా. బోడేపూడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం







పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సమావేశం శనివారం జరిగింది. మండ లంలోని అన్ని పాఠశాలల లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యా యులు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యా యులు కాంప్లెక్స్ సమావేశానికిహాజరైనారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మండల విద్యా శాఖ అధికారి ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలను ప్రారంభిం చారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి శ్యాం ప్రసన్నతాంజలి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను ప్రారంభించారు.ఒంటి గంట నుండి ఒకటింపావు వరకు పరిచయ కార్యక్రమం ఎస్సీఈఆర్టీ ద్వారా డైరెక్టర్ కృష్ణా రెడ్డి ప్రసంగము లైవ్ కార్య క్రమం ప్రసారమైంది. మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ జరిగిన వివిధ పాఠశాలలో తీసుకున్ననిర్ణయాల గురించి దీర్ఘకాలికంగా బడికి హాజరు విద్యార్థులను బడికి తీసుకురావడం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చలు జరిపారు. రెండు గంటల నుంచి సబ్జెక్టుల విడివిడిగా కాంప్లెక్స్ సమావే శాన్ని నిర్వహించబడ్డాయి.పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగాఏర్పాటుచేసిన 100 రోజుల ప్రణాళిక తీరుతను అమలు సంబంధించిన విషయాలను చర్చించారు.వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులు అంశాలలోఒక మోడల్ లెసన్ బోధించారు.లెసన్ మీద మిగిలిన ఉపాధ్యాయులు చర్చ జరిపారు.వచ్చే నెలలో పూర్తి చేయవలసినటు వంటి వివిధ తరగతుల పాఠ్యాంశాలు సిలబస్ గురించి చర్చించారు. సాయంత్రం ఐదు గంటలకు కాంప్లెక్స్ సమావేశం ముగిసింది.

# జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

54 కేజీల కేక్ కట్ చేసిన వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల టౌన్ పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ కోడి రమణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి 54 జన్మదిన ముందస్తువేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భం గా 54 కేజీల కేకును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప ,రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, చంద్రమౌ ళి లు హాజరై రమణ ఏర్పాటుచేసిన 54 కేజీల కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మా ర్గపు పాలన కొనసాగుతుందని,ఈ పాలను అంత మొందించాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేక జ్వాలలు మొదలయ్యే ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దేవదేవుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కనక, శ్రీరాములు, ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, కులాయప్ప,వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలను తగులబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



ప్రజాభూమి,పులివెందుల టౌన్


పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో శుక్రవారం అర్ధరాత్రి రెండు ఆటోలకు గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో ఒక ఆటో పూర్తిగా దగ్ధం కాగా మరో ఆటో పాక్షికంగా కాలి పోయింది. పులివెందుల పట్టణం చెందిన శివ, కుళ్లాయప్ప అనే వ్యక్తులు ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే వారు. అయి తే ముగ్గురు గుర్తు తెలియ ని వ్యక్తులు శుక్రవారం అర్ద రాత్రి ఆటోలపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. మంటలు ఎక్కువగా వ్యాపించడం గమనించిన శివ తల్లి కేకలు వేయడంతో దుండగులు పరారయ్యారు. చుట్టుపక్కన ఉన్నవారు తగలబడుతున్న మరో ఆటో మంటల ను అదుపు చేశారు ఈ సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో అర్బన్ సీఐ సీతారా మిరెడ్డి ఎస్సై తిమోతిలు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అక్రమ సంబంధం కారణమా? మరొక కారణమా? విచారణలో తెలియాల్సింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సీతారాంరెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు తొండూరు విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి తొండూరు:

కమలాపురంలోని పుత్తా డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. రక్త పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం విభాగంలో 9వ తరగతి విద్యార్థిని పి. షర్మిల, 8వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రూపొందించిన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు.అదేవిధంగా, వ్యక్తిగత విభాగంలో తొండూరు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జయలక్ష్మి తృతీయ స్థానం సాధించడం విశేషం. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యుడు పుత్తా చైతన్య రెడ్డి, కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందుకున్నారు.రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె.వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.






## జగన్ అన్న పుట్టినరోజు సందర్భంగా అనాథలకు బట్టలు, పండ్లు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల టౌన్


పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట 20 వార్డులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు 54వ జన్మదిన వేడుక లను పార్నపల్లి రోడ్డు లోని సాయిబాబా మందిరంలో వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇరికిరెడ్డి వీరారెడ్డి, ఆయ న సతీమణి లక్ష్మీదేవి ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపాయించార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప ,రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ ,చంద్రమౌళి లు హాజరై వీరారెడ్డి ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం అనాథలకు బట్టలు,పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతో షాలతో ఉండాలని సాయినాథుని ప్రార్థి స్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందని, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షం గా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైకాపా ప్రభుత్వాన్ని గద్దెనెక్కించేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. అంతకుముందుగా సాయి బాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించి జగ న్మోహన్ రెడ్డి పేరుపై ప్రత్యేకపూజలు చేయిం చారు. ఈ కార్యక్ర మంలో నరసా రెడ్డి, సంపత్, రమేష్, రాజా కులయప్ప, సాయి శర్మ, మారు తి ప్రసాద్ రెడ్డి, అంకిరెడ్డి సరళ దేవి, హైమా వతి, విజయ్ కుమార్, కలందర్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప కలెక్టరేట్ లో క్రిస్మస్ వేడుకలు

క్రైస్తవ సోదరులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజా భూమి, కడప సిటీ:

శనివారం కడప కలెక్టరేట్లో మై నారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కడపఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు.ఆమె క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా క్రైస్తవులకు అందాల్సిన ప్రతి సంక్షేమ ప థకాన్ని సకాలంలో అందజేస్తా మని,కూటమి ప్రభుత్వం ఇప్ప టికే పాస్టర్లకు గౌరవ వేతనం ప్ర కటించి న విషయాన్ని గుర్తుచే శారు.ఈ కార్యక్రమాని కి వచ్చి న క్రైస్తవ మత పెద్దలకు, క్రైస్త సోదరులకు, సోదరి మనులకు,ప్రభుత్వ అధికారులకు విశ్వా సులందరికీ ఈ సందర్భంగా మాధవి రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్ష లు తెలియజేశారు.






## మర్రిపాలెం గ్రామంలో జి ఏ పి పొలం బడి కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం మర్రిపాలెం జి ఏ పి పొలంబడి కార్యక్రమం జొన్న పంటలో పొలములోశనివారం జరిగింది. ఈ కార్యక్రమం లోమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ పొలం బడి కార్యక్రమం యొక్కముఖ్య ఉద్దేశం, మేలైన వ్యవసాయ సాగు పద్ధతులు తక్కువ పెట్టుబడి తోనాణ్యమైన అధిక దిగుబడి సాధించవతున్నారు.ఈ పొలం బడి కార్యక్రమం పంట వేసినప్పటి నుండి కోత వరకు ప్రతి వారం పొలం బడి కార్యక్రమం నిర్వహించి,పర్యావరణ విశ్లేషణ చేసి రైతులకు సస్యరక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరుగుతుంది.

ఈపొలం బడి విచక్షణ రహితంగా పురుగు మందులు వాడకుండా కేవలం పంట కు అవసరం మేరకు మాత్రమే పురుగు మందులను వాడేలా రైతులను అవగాహనా కల్పిం చడం జరుగుతుంది అన్నారు.ఈకార్యక్రమంలో ముందుగా గ్రామ సభ నిర్వహించి, జొన్న పంట ను క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమం లోగ్రామ వ్యవసాయ సహాయ కులు వ పరిపూర్ణ,ఎన్జీవో సిబ్బంది ప్రసాద్ రైతులు వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ ఉద్యోగస్తులకు 5G స్మార్ట్ ఫోన్లు పంపిణీ

పంచాయతీ కార్యాలయంలో ఫోన్లు పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల ప్రజాభూమి








యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దోర్నాల పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో అంగన్వాడీ ఉద్యోగస్తులకు 5Gస్మార్ట్ ఫోన్లు శనివారం పంపిణీ చేశారు. దోర్నాల మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు ఎర్రగొండ పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,దోర్నాల మేజర్ పంచాయతీసర్పంచ్ చిత్తూరి హారిక ఎంపీడీవో టి ఎల్ ప్రసూన్నదేవి దోర్నాల మండల అధ్యక్షులు షేక్.మాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఇన్చార్జి తంగిరాల అశోక్ రెడ్డి,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కేతి వెంకట మురళి,దోర్నాల మండల టిడిపి మాజీ అధ్యక్షుడు ఏరువ మల్లికార్జున రెడ్డి సిడిపిఓ అశోక్ లక్ష్మీబాయి పంచాయతీ కార్యదర్శిశివ కోటేశ్వరరావు అధికారులు కూటమి పార్టీ నాయకులు పంపించేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగిల్ పిచ్చయ్య దొడ్డ శేషాద్రి పప్పతి పెద్ద సుబ్బారావు షేక్ మంజు చంటి జెడి లక్ష్మయ్య ఈదర మల్లయ్య కొప్పుల సుబ్బారెడ్డి దేసు నాగేంద్రబాబు రావి కింది నరసింహారావు కూటమీ నాయకులుకార్యకర్తలు అభిమానులుప్రజలు అంగన్వాడి కార్యకర్తలు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం బల్లల తో లొల్లి


సెల్ రిపేర్లు వద్ద నిత్యం గొడవలే

ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో సెల్ ఫోన్ రిపేర్ వద్ద సామాన్యుల అవస్థలు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో సెల్ఫోన్ రిపేర్లు చేసుకునే వారు గ్రూపులుగా ఏర్పడి వారు రిపేర్లకు వచ్చే వారితో గొడవలు పడటం మా షాపుకు రండి మా షాపుకు రండి అని చెయ్యి పట్టి లాక్కెళ్ళడం అలా చేయడంతో పక్క షాపు వారు పక్క షాపు వాళ్లు గొడవలు పడటం నిత్యంగా మారింది.ఇక్కడ సెల్ఫోన్ రిపేర్ దారులు బాహాబాహీకి దిగుతూ నిత్యం గొడవలాడుకుంటున్నారు. దీనివల్ల రిపేర్ చేయించుకోవడానికి వచ్చే వాళ్ళు తో గొడవలు పడుతున్నారు, ఇది ఇలా ఉండగా ఈమధ్య షాప్ నెంబర్ 60. 61. 62.వద్ద ఫ్యామిలీతో ఓ వ్యక్తి సెల్ ఫోన్ రిపేర్ వద్దకు వస్తే మా దగ్గరికి రావాలంటూ మహిళను చెయ్యి పట్టుకొని లాగడంతో సెల్ఫోన్ రిపేర్ చేసే వ్యక్తికి కస్టమర్ కి పెద్ద గొడవ జరిగి ఇద్దరు కొట్టుకున్నారు. కానీ ఈ ప్రాంతం లో సెల్ఫోన్ బల్ల లు సామాన్యులు నడవడానికి వీలు లేకుండా షాపుల్లోకి వెళ్లే వీళ్ళు లేకుండా నడిచే దారికి సెల్ఫోన్ బల్లలు అడ్డుపెట్టడంతో కస్టమర్లు నిత్యం అవస్థలు పడుతూనే ఉన్నారు. సెల్ఫోన్ బల్లలతో నిత్యం లొల్లి జరుగుతున్న కార్పొరేషన్ ఎస్టేట్ అధికారులు మామూళ్ళు తీసుకొని ఫిర్యా దుల సైతం పక్కన పెడుతున్నారు, తప్ప సమస్యకు పరిష్కారం మా త్రం దొరకడం లేదు, గవర్నర్పేట పోలీ సులైన ఈ సెల్ఫోన్ బాల్లల లొల్లి జరగ కుండా చర్యలు చేపడుతారో లేదో వేచి చూడాలి.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

పెరవలి మండలంలోని అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన చేయుటకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు ఆర్‌డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించడంలో అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

### పాఠశాలల" ముస్తాబు" కార్యక్రమంలో బడేటి చంటి



ప్రజాభూమి - ఏలూరు

ఆహ్లాదకర వాతావరణమే ఆరోగ్యకర పరిస్థితులకు పటిష్ట బాటలు వేస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి విద్యార్థులకు సూచించారు. దాన్ని దృష్టిలో పెట్టుకునే కూటమి ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తోందన్న ఆయన వాటన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటూ పాఠశాల విద్యను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపడుతూ వస్తున్నారు.దీనిలో భాగంగానే సరికొత్త పంథాలో పయనిస్తూనే మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాని పేరే ముస్తాబు. ఈ కార్యక్రమం ద్వారా ఏకకాలంలో పాఠశాలల్లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలకు పెద్దపీట వేసేలా కార్యాచరణను రూపొందించారు. ఇద క్రమంలో ఏలూరు 28వ డివిజన్ ఖండ్రికగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ముస్తాబు కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తోన్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నదీ,లేనిదీ ఆరా తీశారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించిన ఎమ్మెల్యే చంటి పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచేందుకు తమవంతుగా విద్యార్థులు కృషి చేయాలని హితవు పలికారు.ఈ పాఠశాలకు అవసరమైన సౌకర్యాల కల్పనపై దృష్టిసారిస్తానని విద్యార్థులు, ఉపాధ్యాయుల కరతాళధ్వనుల మధ్య ప్రకటించిన ఎమ్మెల్యే చంటి ఇదేసమయంలో ఏలూరు నియోజకవర్గంలోని అవసరమైన పాఠశాలల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, సదుపాయాల వివరాలను అంచనాలతో తయారుచేసి వినతిరూపంలో తనకు సమర్పిస్తే వాటి కల్పనపై ప్రత్యేక దృష్టిసారిస్తానంటూ అక్కడికక్కడే ఏలూరు ఎంఈవో - 2 అరుణ్‌కుమార్‌ను ఆదేశించారు.అనంతరం పాఠశాలకు ముస్తాబు సామాగ్రిని అందజేసిన ఆయన వ్యక్తిగత శుభ్రతలో భాగంగా చేతులను శుభ్రం చేసుకునేందుకు కొంతసమయం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సిద్ధం చేసిన పొంగలిని రూచిచూసిన ఆయన, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.తదనంతరం తరగతి గదులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే చంటి కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరాతీశారు. ఇదేసమయంలో విద్యార్థులతో మమేకమైన ఆయన వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భాను ప్రతాప్,డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు,టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు,కో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్నేపల్లి తిరుపతి పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

పోలవరం మండలం పోలవరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్య క్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.వారి వెంట పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకట రమణ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు, కొనతల ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల వినోద్,నల్ల రాంబాబు, నారాయణరావు, ఆకుల రాజు, వివో పి ఆర్ డి , పంచాయతీ సిబ్బంది మరియు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దాతల సహకారం స్ఫూర్తిదాయకం

### డా. కోనేరు సత్యప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

పుట్టుకతో గానీ, ప్రమాదాల కారణంగా గానీ శరీర అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు దాతల సహకారం ఎంతో స్ఫూర్తినిస్తుందని హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్యప్రసాద్ అన్నారు. ధనశిక్ష చారిటీస్ సంస్థ సహకారంతో 14 మంది దివ్యాంగ బాలలకు 15 కృత్రిమ కాళ్లు అందజేసిన సందర్భంగా ఆయన ధనశిక్ష సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఇబ్బందుల్లో ఉన్నవారికి సహాయం చేయడం దైవ సేవతో సమానమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధనశిక్ష సంస్థ డైరెక్టర్ ప్రజ్వల్ సుంద్రు మాట్లాడుతూ, హీల్ సంస్థ సహకారంతో ఇప్పటివరకు 46 మందికి 49 కృత్రిమ కాళు అందజేశామని తెలిపారు. అదేవిధంగా పేద విద్యార్థుల ఉన్నత విద్యకు కూడా సంస్థ సహకరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధనశిక్ష సంస్థ ప్రతినిధులు సమీర్, లక్ష్మణ్, స్నేహిత్, హీల్ సంస్థ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్‌తో పాటు కృత్రిమ అవయవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం వల్ల రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని గ్రామస్తులతో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిశుభ్ర వాతావరణమే అనేక వ్యాధులకు కారణమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. చికిత్స కంటే నివారణకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని హెచ్చరించారు. నూజివీడు నియోజకవర్గంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమం




ప్రజాభూమి - ఏలూరు

జిల్లా వ్యవసాయ శాఖ ప్రాంగణంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని“పర్యావరణంలో అవకాశాలు” అనే థీమ్‌తో ప్రారంభించి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఏలూరు శ్రీ షేక్ హబీబ్ భాషా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ మాసంలో పర్యావరణంలో అవకాశాలు అనే అంశంతో చేపడుతున్న కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా వ్యవసాయ శాఖ కార్యాలయాలలో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది మరియు నాలుగో తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పంచాయితీల పటిష్టమైన అభివృద్ధికి పీసా చట్టం అమలు అమలు



ప్రజాభూమి - బుట్టాయిగూడెం

గిరిజన ప్రాంతంలోని పంచాయతీల పటిష్టత, అభివృద్ధికి పీసా చట్టం సహకరిస్తుందని ఈవోపీఆర్డి ఇ.ఎస్.ఎస్.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీసాచట్టంపై అవగాహన, శిక్షణ కార్యక్రమాలు శనివారం మూడవ రోజు కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఈవో పి ఆర్ డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో పిసా చట్టం అమలవుతుందని, దీనిని పటిష్టంగా అమలు చేయడంపై గ్రామ పంచాయతీల సర్పంచులకు, ఎంపీటీసీలకు, జడ్పీటీసీ లకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల స్థాయి అధికారులకు సచివాలయ సిబ్బందికి, పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు అవగాహన, శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమాలు సోమవారంతో ముగుస్తాయని తెలిపారు. పంచాయతీల నిబంధనలను షెడ్యూల్ ప్రాంతాలకు విస్తరించే చట్టం పీసా చట్టం అని, ఇది 1996 నుండి అమల్లోకి వచ్చినట్లు వివరించారు. గిరిజన ప్రాంతంలోని గ్రామ సభలకు మరిన్ని అధికారాలు, స్వయంప్రతిపత్తిని ఇచ్చే ముఖ్య ఉద్దేశంతో పీసా చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు సచివాలయ సిబ్బంది, సర్పంచులు,తదితరులు హాజరయ్యారు.

# పోలవరం మన్యం బందును జయప్రదం చేయాలి!

- సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీలు!
- ఆదివాసి జిల్లా కన్వీనర్- దుర్గారావు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

పోలవరం జిల్లాలోని పోలవరం ఆదివాసి ప్రాంతాలను చేర్చాలి డిసెంబర్ 22 సోమవారం పోలవరం జిల్లా సాధన కమిటీ పిలుపునిచ్చింద దని ఆదివాసి పోలవరం జిల్లా కన్వీనర్ దుర్గారావు చెప్పారు.ఈరోజు అంకన్నగూడెం పంచాయతీ నుండి బైక్ ర్యాలీ ప్రజాసంఘాల నాయకులు గ్రామాలు తిరుగుతూ 22 తారీఖున మన్యం బొంద జయప్రదం చేయాలని పోలవరం జిల్లాలో పోలవరం లో ఉన్న మండలాలు బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి,కుక్కునూరు, వె లేరుపాడు, జంగారెడ్డిగూడెం 1 గిరిజన గ్రామాలను చేర్చాలి కొయ్యలగూడెం 7 గోపాలపురం 3 టీ నర్సాపురం 18 నాన్ షెడ్యూల్లో ఉన్న గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని గిరిజనులు మొత్తాన్ని రంపచోడవరం నియోజవర్గంలో చింతూరు ఎట్టపాక కూనవరం విఆర్ పురం దేవీపట్నం మొత్తం కలిపి గిరిజన జిల్లాగా చేయాలని గిరిజనులకి దక్కవలసిన హక్కులు అప్పుడే దక్కుతాయని ఆయన అన్నారు.ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ తెల్లం రామకృష్ణ,గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు, రైతు సంఘం మండల కార్యదర్శి సీతారామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కారం నాగదుర్గ, కారం బోడెమ్మ,గుండు గంగరాజు, జక్కుల వెంకటేశ్వరరావు, పదమటి వెంకన్న బాబు పాయం లక్ష్మణరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మన్యం బందుకు సిఐటియు మద్దతు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

ఈనెల 22 సోమవారం జరిగే మన్యం బందుకు సిఐటియు జీలుగుమిల్లి మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు తెలిపారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. రంపచోడవరం పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం కలపకపోవడం సిగ్గు సీటు అన్నారు. పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపడంతో పాటు గోపాలపురం, కొయ్యలగూడెం, టీ నర్సాపురం, మండలంలో ఉన్న గిరిజన గ్రామాలను కలపాల అన్నారు. పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపాలని జరుగుతున్న ఏజెన్సీ బందుకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేయడంతో పాటు బందులు ఉద్యోగులు, వ్యాపారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని కలపటం వల్ల ఈ ప్రాంత ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆయన అన్నారు. కేంద్రం దూర భారం కూడా తగ్గుతుందన్నారు. బంద్ విజయవంతం కోసం ఇప్పటికే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలో మోటార్ సైకిల్ ర్యాలీలు, గ్రూప్ మీటింగులు,గ్రామసభలు తోపాటు అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బందుకు సంబంధించి పర్మిషన్ కోసం పోలీసు వారికి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు.బందును విజయవంతం చేసేందుకు బ్యాంకులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సిఐటియు మండల షేక్ మస్తాన్,నాయకులు పల్లంట్ల రాంబాబు,కే శ్రీనివాస్, కుటుంబరావు తదితరులు ఉన్నారు.

## తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం





ప్రజాభూమి - ఏలూరు

తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, పర్యవేక్షక ఇంజనీరు పి.సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన ర్యాలీ సర్కిల్ కార్యాలయం, విద్యుత్ భవన్, ఆర్.ఆర్. పేట, ఏలూరు నుండి నిర్వహించబడింది. ఈ సందర్భంగా పర్యవేక్షక ఇంజనీరు వారు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం - 2005 గురించి తెలుసుకొని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఏపౌరుడైనా ప్రభుత్వశాఖల నుండి తమకు అవసరమైన సమాచారాన్ని పొందే హక్కును ఈ చట్టం కల్పిస్తోందని తెలిపారు. అలాగే, పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దిష్ట కాలవ్యవధిలో అందించడం ప్రభుత్వ అధికారుల బాధ్యతగా ఈ చట్టం పేర్కొంటుందని వివరించారు. 2005 సంవత్సరంలో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ఈ ఏడాదితో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జిల్లా కలెక్టర్,ఏలూరు ఆదేశాల మేరకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేవలం కోర్టుఫీ స్టాంపుతో పౌరులు తమకు కావాల్సిన సమాచారాన్ని అర్జీ రూపంలో సంబంధిత పౌర సమాచార అధికారికి సమర్పించి పూర్తి సమాచారాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. పౌర సమాచార అధికారి వారి నుంచి సరైన స్పందన లభించని పక్షంలో, అప్పిలేటు అథారిటీని సంప్రదించే అవకాశం కూడా పౌరులకు ఉన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లు, అప్పిలేట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కే.ఎం. అంబేద్కర్,టి.శశిధర్,విద్యుత్ శాఖకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏలూరు వై సి పి నుండి జనసేనలోకి చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు




ప్రజాభూమి - ఏలూరు

ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, జనసేన పార్టీకి రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పార్టీ కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు నుండి వైసీపీకి చెందిన సుమారు 30 మందికి పైగా నాయకులు కార్యకర్తలు దేవరపల్లి రత్నబాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.వీరికి అప్పలనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ప్రజల పక్షాన పోరాడి, నేడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం, మా అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని, జనసేన పార్టీ విధివిధానాలను మెచ్చి ప్రజలందరూ జనసేన పార్టీని ఆదరిస్తున్నారన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, రాష్ట్రానికి అభివృద్ధి తేవాలనే దృఢ సంకల్పం ప్రజల మనసులను ఆకర్షిస్తున్నాయన్నారు. ఏలూరులో ఈరోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఈ నాయకులు కూడా అదే స్ఫూర్తితో జనసేన పార్టీలో చేరారు. సామాన్య కార్యకర్తలకు గుర్తింపు లభించే జనసేనలో చేరికలు రోజురోజుకీ పెరుగుతున్నాయని పేర్కొన్నారు.కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ “వైసీపీలో అవినీతి, ప్రజల పట్ల నిర్లక్ష్యమే రాజ్యాంగ మారింది. అందుకే చిత్తశుద్ధితో ప్రజలకు సేవ చేసే జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నాం” అని వారు వెల్లడించారు.చేరిన వారిలో విపర్తి సుధాకర్ (విద్యానగర్), పెండ్యాల అప్పన్న (శనివారపు పేట ఇందిరా కాలనీ), ఉన్నారు.జనసేన రవి తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆదరణ పొందుతున్న జనసేన నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలే పార్టీలో చేరేందుకు ప్రేరణగా నిలిచినట్లు చేరిన నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు..

# గ్రామాలన్నీ స్వచ్ఛతతో అలరారినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం

**ఈతకోటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**





**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

రావులపాలెం - మండలంలోని ఈతకోట గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత పాటించడం, ప్రజారోగ్య సంరక్షణతో పాటు భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే స్వయంగా చెత్తను సేకరించి, తడి చెత్త-పొడి చెత్త వేరు వేరుగా సేకరిస్తున్నారా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను గ్రామపంచాయతీ అందించిన చెత్త డబ్బాల్లోనే వేయాలని, కాలువలు, డ్రైనేజీల్లో చెత్త వేయరాదని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి రెండు చెత్త డబ్బాలు అందించామని, వాటిలోని చెత్తను పంచాయతీ సిబ్బంది రెండు రోజులకు ఒకసారి అయినా సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తారని చెప్పారు. గతంలో ప్రతి ఇంటి ముందు చెత్తకుప్పలు ఉండేవని, డ్రైనేజీలు లేవని గుర్తుచేశారు. కాలానుగుణంగా అభివృద్ధి సాధించుకున్నామని, ఇప్పుడు రోడ్లు, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మరింత ముందుకు సాగాలని సూచించారు. మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో గ్రామంలోని రోడ్లు, కాలువలను కూడా అంతే శుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. డ్రైనేజీల్లో చెత్త వేస్తే మురుగునీరు నిలిచి దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు వ్యాపిస్తాయని హెచ్చరించారు. "నా ఇల్లు శుభ్రంగా ఉంటే చాలు" అనే భావన కాకుండా, మనం నివసిస్తున్న ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించినప్పుడే దుష్ఫలితాలు దూరమవుతాయని తెలిపారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని తరగతి గదుల్లో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం అత్యంత అవసర మన్నారు. మంచి పరిశుభ్రమైన వాతావరణం లో ఉంటే పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువు, ఆటల్లో చురుకుగా పాల్గొంటారని చెప్పారు. ఆహారం తీసుకునే ముందు, తరువాత, టాయి లెట్‌కు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా సబ్బు తో చేతులు కడుక్కోవాలని, చేతులు-కాళ్లు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థు లకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెం చేందుకు తరగతి గదుల్లో ముస్తాబు కార్నర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరిశుభ్రంగా ఉండే విద్యార్థులకు బాలికలు, బాలురు విభాగాల్లో హైజినిక్ లీడర్‌షిప్ ఇస్తామని వెల్లడించారు. చిన్నారుల్లో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే అన్నారు. పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన పెంచితే వారు తమ తల్లిదండ్రు లకూ ఈ అంశాలను తెలియజేస్తారని పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రతినెల మూడో శనివారం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా కార్యక్రమాల్లో పాల్గొం టున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధులు, నాయ కులు, ఉపాధ్యాయులు అందరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మం చివర్లో విద్యార్థుల చేత స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.

## సొంత ఆదాయం వనరులు పెంపుదలకు కృషి చేయాలి

**ప్రజాభూమి - యు.కొత్తపల్లి**

సొంత ఆదాయ వనరులు పెంపుదలకు కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మీరెడ్డి కోరారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో ఆదాయ వరునులను గుర్తించి కృషి చేయాలని తెలిపారు. అనంతరం సాంకేతిక వ్యూహాల వంటి వాటిపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజులు, ఏవో చలమయ్య తదితరుల అధికారులు పాల్గొన్నారు

## వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజా భూమి - యు కొత్తపల్లి**

చర్చికి పెయింటింగ్ వేస్తూ ఒక వ్యక్తి కాలు జారి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే కాకినాడ జగన్నాధపురంకు చెందిన పలివెల సతీష్ (40). ఉప్పాడ గ్రామపంచాయతీ సుబ్బంపేట సమీపంలో ఒక చర్చికి రెండు రోజులుగా చర్చికి పైన పెయింటింగ్ వేస్తూ కాలుజారి కింద పడిపోయాడు. దీంతోహుటాహుటిన కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సతీష్ కాలు విరిగిపోయి తీవ్ర గాయాలయ్యాయి అని కాకినాడ తరలించాలని అక్కడ వైద్యులు తెలిపారు.

## పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

- ఎంపీడీవో ఏ. రాజు
- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆలమూరు - పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలనే లక్ష్యానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలమూరులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని స్పష్టం చేశారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు పరిసరాల పరిశుభ్రత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని హెచ్చరించారు.

గ్రామాల్లో ప్రజలు ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులు వాడేలా చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. నివాసాల నుంచి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను కేవలం చెత్తగా చూడకుండా, వాటిని ఉపయోగకరమైన వనరులుగా మార్చుకోవాలని సూచించారు. తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చడం, పొడి చెత్తను రీసైక్లింగ్ కేంద్రాలకు పంపడం ద్వారా ఆదాయం పొందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రాష్ట్రం మొత్తం స్వచ్ఛాంధ్రగా మారుతుందని ఎంపీడీవో రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు సర్పంచ్ నేలపూడి లావణ్య కుమార్ రాజా, ఉపసర్పంచ్ చల్ల లక్ష్మీభూషణం, పంచాయతీ ఈవో కె. మోక్షంజలి పాల్గొని గ్రామాభివృద్ధిలో పారిశుధ్యం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ధరించాలి - ఎస్సై రాము

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



ఆత్రేయపురం - ఆత్రేయపురం మండలంలో శనివారం స్థానిక పోలీస్ సిబ్బంది నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమంలో హెల్మెట్‌ను బరువుగా కాకుండా బాధ్యతగా పరిగణించాలని ఎస్సై రాము అన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం జరుగు తోందని హెచ్చరించారు. వివిధ పనులపై వేరు, వేరు ప్రాంతాల నుండి ఆత్రేయపురం తో పాటు వాడపల్లి వెంకన్న దర్శనానికి వెళ్లే వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల్లో 45 శాతం మంది హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులేనని గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్టి చేతులతో తయారుచేసిన చిన్నారుల క్యాలెండర్

**నో బ్యాగ్ డే సందర్భంగా 2026 క్యాలెండర్ రూపొందించిన రెండో తరగతి విద్యార్థులు**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రధాన ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాలలో రెండవ తరగతి విద్యార్థులు తమ చిట్టి చేతులతో సృజనాత్మకతను ప్రదర్శిస్తూ 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను రూపొందించారు. నో బ్యాగ్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో "కాలనిర్ణయం" అనే పేరుతో పిల్లలు ఆకర్షణీయమైన క్యాలెండర్‌ను తయారు చేశారు. ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ మార్గనిర్దేశం, శిక్షణతో చిన్నారులు రంగులు, బొమ్మలు, నెలల ప్రత్యేకతలను కలుపుతూ ఈ క్యాలెండర్‌ను రూపొందించారు. చిన్న వయసులోనే సృజనాత్మకత, ఆలోచనా శక్తిని పెంపొందించేలా ఈ కార్యక్రమం సాగింది. విద్యార్థులు తయారు చేసిన ఈ 2026 క్యాలెండర్‌లను నూతన సంవత్సర కానుకలుగా రాష్ట్రపతి, గవర్నర్, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అలాగే విద్యాశాఖ అధికారులకు పంపనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, నో బ్యాగ్ డే ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. చిన్నారుల చిట్టి చేతులతో రూపొందిన ఈ క్యాలెండర్‌లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు యూనిఫోమ్స్ బహుకరణ




**ప్రజాభూమి ప్రతినిది - అమలాపురం**

అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరము విద్యార్థులకు రోటరీ క్లబ్ మరియు ఆకొండి ట్రస్ట్ అమలాపురం వారు సంయుక్తంగా 11 మంది విద్యార్థులకు యూనిఫోమ్స్ బహుకరించారని ప్రిన్సిపాల్ డా వి. నరసింహస్వామి తెలిపారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ వరదా మల్లేశ్వరరావు, అధ్యక్షులు %=ఋ% ప్రసాద్, సెక్రెటరీ ఆకొండి పవన్ ఆధ్వర్యంలో యూనిఫాం దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణశ్రీ, డా బాలస్వామి, డా ఆశిష్ బాబు, శైలజ, త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మరియు ఆకొండి ట్రస్ట్ అమలాపురం వారికి ప్రిన్సిపాల్ నరసింహస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# అమరజీవి జలధార ప్రాజెక్టు త్యాగం నుండి సంక్షేమానికి సాగే శాశ్వత ప్రవాహం

- మంత్రి కందుల దుర్గేష్
- అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన అద్భుత ఘట్టమన్న మంత్రి దుర్గేష్
- ఈ ప్రాజెక్టు ద్వారా 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని దాదాపు 68 లక్షల మంది ప్రజానీకానికి ఇంటింటికీ త్రాగునీరు సరఫరా
- తాగునీటి భద్రత అనేది సంక్షేమ పథకం కాదు ప్రజల జీవన హక్కు అని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- ఈ కార్యక్రమానికి పెరవలిని వేదిక చేసుకున్నందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్





**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రూ.3050 కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో చేపట్టబోయే అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన ఒక అద్భుత ఘట్టమని, ఇది ఉభయ గోదావరి జిల్లా వాసుల దశాబ్దాల కల అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో ఏర్పాటు చేసిన అమరజీవి జలధార ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎంతో కలిసి మంత్రి దుర్గేష్ ప్రాజెక్టు వివరాలు తెలిపే ఫోటోగ్యాలరీని, అజ్జరం గ్రామంలో ఇత్తడి, కాంస్యంతో చేసిన వస్తువులతో కూడిన స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇత్తడి పరిశ్రమకు పేర్గాంచిన అజ్జరం గ్రామానికి చెందిన నాయకులు ఇత్తడి ప్రతిమను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్, టీడీపీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా బహుమతిగా అందించారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా ధవళేశ్వరం వద్ద అత్యాధునిక సాంకేతికతతో కూడిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించి గ్రావిటీ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గోదావరి జలాలు శుద్ధి చేసి పైప్ లైన్ల ద్వారా ఇంటింటికి తాగునీరు అందించనున్నామన్నారు. నిడదవోలు నియోజకవర్గంతో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఏలూరు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ తదితర 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని 67.82 లక్షల మంది ప్రజలకు ఇంటింటికీ త్రాగునీరు సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గోదావరి డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారడం, కలుషితం కావడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు, తమ పక్కనే గోదావరి కాలువ, నది ప్రవహిస్తున్నప్పటికీ గుక్కెడు గోదావరి నీళ్లు దొరకడం కష్టంగా ఉన్న సమయంలో ట్యాంకర్లు, భూగర్భజలాలపై ఆధారపడటానికి పరిష్కారం చూపుతూ ఎన్నాళ్లుగానో ఇక్కడి ప్రజలు కోరుకున్న గోదావరి నీళ్లను మంచి నీళ్లుగా అందించేందుకు ఈ కార్యక్రమం బీజం వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాజెక్ట్ ను సకాలంలో పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపుతుందని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నిడదవోలు నియోజకవర్గం పెరవలిని వేదిక చేసుకున్నందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది ఆనందదాయక సందర్భం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చే అమరజీవి జలధార ప్రాజెక్టు త్యాగం నుండి సంక్షేమానికి సాగే శాశ్వత ప్రవాహమన్నారు. తాగునీటి భద్రత అనేది సంక్షేమ పథకం కాదు ప్రజల జీవన హక్కు అని పేర్కొన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని త్యాగం చేసి ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు నాంది పలికిన అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు పేరును పెట్టడం హర్షణీయమన్నారు. ఆయన త్యాగం కేవలం విగ్రహాలకు, జయంతి, వర్ధంతులకు మాత్రమే పరిమితం కాకుండా ఆయన స్ఫూర్తిని ప్రజల నిత్య జీవితంలో, ప్రతీ గ్రామంలో, ప్రతీ ఇంట్లో నీటిగా ప్రవహించాలన్నది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోతైన ఆలోచనకు నిదర్శనమన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర అత్యంత క్లిష్టమైన శాఖలతో ప్రజానీకానికి మేలు చేస్తున్న సుప్రసిద్ధ నాయకులు, మార్గదర్శకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అపర భగీరథుడు అని అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన బెడితే కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి, ఏషియన్ బ్యాంకుతో చర్చించి మళ్లీ ప్రాజెక్టును పట్టాలెక్కించిన నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రూ.1,650 కోట్లతో ఉమ్మడి తూర్పుగోదావరిలోని కాకినాడ, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, ఈస్ట్ గోదావరిలోని 11 నియోజకవర్గాలు, 32 మండలలాల్లోని 39.64 లక్షల మంది ప్రజలకు, రూ.1,400 కోట్లతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, పశ్చిమ గోదావరి, ఈస్ట్ గోదావరి (కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాలు) 12 నియోజకవర్గాలు, 34 మండలాల్లోని 28.18 లక్షల ప్రజలకు త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని మంత్రి దుర్గేష్ అన్నారు. రెండు దశల్లో నిర్మాణ పనుల పూర్తికి అధికారులు ప్రణాళికలు రచించారన్నారు.. 2 ఏళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తై ప్రజలకు సురక్షిత మంచినీరు లభిస్తుందని పేర్కొన్నారు.

రెండేళ్లలో పూర్తి అయ్యే ఈ ప్రాజెక్ట్‌కు ప్రజలందరూ సహకరించాలని, నీటి పైపులైన్లు, నిర్మాణాల విషయంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నా రు. అద్భుత కార్యక్రమాన్ని చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతులకు మరింత బలం చేకూరుద్దామని పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ ను కేవలం కాగితాలకే పరిమితం చేసి ప్రజల దాహాన్ని పాలనా అలసత్వానికి బలి చేసిందని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. కేంద్రం నుండి వచ్చిన నిధులను వినియోగించకపోవడం వల్ల వాటర్ గ్రిడ్ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని ఆరోపించారు. దీని ఫలితంగా ఇప్పటివరకు ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు నీటి కోసం ఎదురుచూసే స్థితిలోనే ఉండిపోయారని వాపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చొరవతో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో గ్రామీణాభివృద్ధి, మంచి నీటి భద్రత వంటి కీలక అంశాలపై తక్షణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల దాహార్తికి, నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపించిన కూటమి ప్రభుత్వానికి ప్రజల తరపున మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. సభలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకోవడం విశేషం. మంత్రి దుర్గేష్ ప్రసంగిస్తున్న సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన మాటలను ఆసక్తిగా విన్నారు. మంత్రి దుర్గేష్ స్పీచ్ కు ప్రజలు అడుగడుగునా చప్పట్లు కొట్టి ఈలలు వేశారు. అంతకుముందు గన్నవరం నుండి హెలికాప్టర్ ద్వారా పెరవలి చేరుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనస్వాగతం పలికారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 21 డిసెంబర్ 2025

# కాలభైరవుని సన్నిధిలో వైభవంగా అమావాస్య పూజలు

### -ఆలయం ఎదుట కూష్మాండ దీపోవత్సం, భక్తులకు అన్నదానం

### -భారీగా తరలివచ్చిన భక్తులు.. 2రోజుల పాటు పూజలు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి



అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. ధర్మవరం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గుమ్మడికాయలపై దీపాలు వెలిగించి.. భైరవునికి పూజలు చేశారు. అమావాస్య తరువాత కంకణదారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వద్ద పూజించిన గుమ్మడికాయలను, కొబ్బరికాయలను, కంకణాలను భక్తులకు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి.. అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. భైరవుని వద్ద పూజించిన కంకణాలు రక్షగా ఉంటాయని భక్తులు తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం

- మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- స్వచ్ఛాంధ్ర, సఖి సురక్షల్లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రహమత్ పురంలో స్వచ్ఛ ఉత్సవం, సఖీ సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు విజయలక్ష్మి,13 వ వార్డు కౌన్సిలర్ సునీతమ్మ , వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి బలపడుతోందని తెలిపారు. అదే విధంగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రజల కోసం అనునిత్యం పాటు పడుతూ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా సఖి సురక్ష కార్యక్రమంలో ద్వారా మహిళల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 35 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించడం చాలా సంతోషకరమని తెలియజేశారు. స్వచ్ఛ ఉత్సవం ద్వారా పారిశుద్ధ్యం లో మార్పు నెలకొల్పుతామని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తూ ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ కవర్లకి బదులుగా బట్టతో తయారు చేసిన హ్యాండ్ బ్యాగులు వాడాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ఉత్సవం ర్యాలీ, నాన్ ప్లాస్టిక్ హ్యాండ్ బ్యాగ్ ఎగ్జిబిషన్ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### -ప్రభుత్వ పాఠశాలల్లో "ముస్తాబు"

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిరక్షించుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో "ముస్తాబు" కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఈఓ హెచ్ గంగప్ప అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే పిఏ వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి గదిలో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, సోపు, పౌడర్ తదితర వాటిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఐదు నిమిషాలు తరగతి ఉపాధ్యాయులు పరిశీలిస్తారని, ప్రతి తరగతిలో ఇద్దరు లీడర్లు ఉంటారని, బాగా పరిశుభ్రంగా దుస్తులు, బూట్లు, కటింగ్ నేయిల్ కట్టర్ అన్ని ఉన్నవారికి ముస్తాబు స్టార్స్ గా గుర్తించి ప్రదర్శిస్తారని చెప్పారు. కార్నర్ లో పాటించాల్సిన విధానాలు, నియమాలు చార్ట్ పై ప్రదర్శించబడతాయని తెలిపారు. వీటిని ప్రతిరోజు పరిశీలించడం జరుగుతుందని, వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించి, నెలకు ఒకసారి అప్ లోడ్ చేయనున్నట్లు తెలిపారు. పరిశుభ్రత చాలా ముఖ్యమని విద్యార్థులలో హ్యాండ్ వాష్ విధానాన్ని వివరించారు. కట్టుబొట్టు అన్ని సక్రమంగా ఉండాలని వారే జీవితంలో పెద్దగా ఎదగలుగుతారని తెలిపారు చిన్నప్పటి నుండి ఈ పద్ధతులు పాటించిన వారే రాజకీయ నాయకులుగా, నాయకుడుగా, మంచి అధికారిగా భవిష్యత్తులో చలామణి అవుతారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు పాఠశాల గదులలోనే తయారు చేయబడతారని పేర్కొన్నారు. బాహ్యముస్తాబుతోపాటు అంతర్గత సౌందర్యం పెంపొందించుకోవాలని సూచించారు. అలాంటి వారే అత్యుత్తమ వ్యక్తులుగా ఎదుగుతారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని పాఠశాలలో అన్ని మేనేజ్ మెంట్ పాఠశాలలు, కళాశాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. సూర్యనారాయణ, ఐ ఈ ఆర్ పి లు లలితా, నందిని ఉపాధ్యాయులు హాజరైనారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయండి

### 0 -5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో పల్స్ పోలియో కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందు కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిం దన్నారు. జిల్లాలో 2,84,774







మంది చిన్నారులు (0-5 సంవత్సరాల మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలి పోయిన వారికి ఇంటింటి గృహ సందర్శన యాక్టివిటీని 22వ తేదీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాన్సిట్ ప్రాంతాలు బస్ స్టేషన్ల, రైల్వే స్టేషన్ల నందు 58 బృందాలు, మొబైల్ టీంలు 68 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఇసి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, చిన్నారులు ఎవరు కూడా మిగిలిపోకుండా, అందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, హెచ్ఈఈఓ త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఈ గంగాధర్, వెంకటేష్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డిఎస్వి రాజు, కిరణ్ కుమార్, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థినీలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిండు భవితకు రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలి.. చౌటిపల్లి రాధాకృష్ణ

### - పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. జయరాం

ప్రజాభూమి, ధర్మవరం




ఐదేళ్లలోపు వయసు గల చిన్నారులందరికీ తల్లిదండ్రులు ఈ నెల 21వ తేదీన ఆదివారం పోలియో చుక్కలు తప్పక వేయించాలని యువర్స్ ఫౌండేషన్ సెక్రెటరీ జయరాం, పి ఆర్ ఒ చౌటిపల్లి రాధాకృష్ణ సూచించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు వయసున్న చిన్నారులకు ఈనెల 21న పోలియో చుక్కలు వేస్తారన్నారు. అంగవైకల్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యగా తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలు తప్పక వేయించాలని అన్నారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలోని స్వాతి క్లినిక్ నందు ఆదివారం నాడు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎవరైనా ఆరోజు పోలియో చుక్కలు వేయించి లేకపోతే మరో రెండు రోజులు పోలియో కార్యదర్శులుతో పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. దేశాన్ని పోలియో రహిత దేశంగా చేయడమే లక్ష్మన్నారు చిట్టచివరి కేసు 2011లో నమోదయిందన్నారు ఈ పోలియో మన దేశంలో అయితే లేదు కానీ మన పక్క దేశాల్లో ఉన్న పాకిస్తాన్ , ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లో ఉంది ఇది గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కాబట్టి రెండు చుక్కలు వేయిస్తే నిండు జీవితాన్ని పిల్లలకి ఇవ్వొచ్చని తెలిపారు. పట్టణంలో పల్స్ పోలియో చుక్కలు కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు. ముఖ్యంగా ఈనెల 22వ తేదీ సోమవారం నాడు పోలియో చుక్కల వేసే కార్యదర్శుల కొరకు 300 మందికి భోజనం ప్యాకెట్లను అందజేస్తామన్నారు.

# "షేక్ మదీనా" పుస్తకావిష్కరణ చేసిన సిడబ్ల్యుసి సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అల్లూరికి అండగా నిలిచిన "ఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనా" పుస్తకాన్ని శనివారం కేంద్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఆవిష్కరించారు. రఘువీరా రెడ్డి స్వగ్రామం నీలకంఠాపురంలో శనివారం జరిగిన కార్యక్రమంలో భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి దండోరా హనుమంతు అధ్యక్షతన రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనా పుస్తకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సామాజిక నాయకులు హనుమంత రాయుడు. రంగప్ప, ముస్లిం మైనార్టీ నాయకులు వసీఫ్ బేగ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ బానిస సంకెళ్లు ఛేదించడానికి పోరాడిన అల్లూరి సీతారామరాజుకు వెన్నుదన్నుగా నిలిచి అల్లూరి సీతారామరాజుకు తుపాకీ గురిపెట్టడం, తుపాకీ కాల్చటం నేర్పిన గురువు షేక్ మదీనా గురించి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సహకరించిన పోలవరం డిప్యూటీ కలెక్టర్ అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ గురించి ఈ పుస్తకం మానవీయ సందేశాన్ని మత సామరస్య సందేశాన్ని, దేశభక్తి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఫజులుల్లా ఖాన్ జ్ఞాపకార్థం ఫజులుల్లా బాద్ గా ఊరి పేరును ప్రజలు పెట్టారని, ఫజులుల్లా ఖాన్ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని నిర్మించి ఆలయ బాగోగులు ఆలయ నిర్వహణకు తన 15 ఎకరాల భూమిని దానం చేయడం మత సామరస్యానికి నిదర్శనంగా నిలుస్తోందని, ఇలాంటి మహా మనిషి చరిత్రను వెలికితీసి దేశంలో సామరస్య వాతావరణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహ్మద్ లాంటి మహనీయుడికి ఋణ పడిఉంటామని ఉమర్ ఫారూఖ్ ఖాన్ పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం మత సామరస్యం పరమత సహనం గురించి చర్చించారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

### -ఘనంగా విద్యా వృక్ష్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు, పట్టుదల, ఆలోచన శక్తులను పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. పట్టణంలోని డిబి కాలనీలో ఉన్న విద్యా వృక్ష్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం స్థానిక కంచి కామాక్షి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల వార్షికోత్సవం అనేది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఒక పెద్ద పండుగ లాంటిదని తెలిపారు. నూతన ఆలోచనలతో విద్యార్థులు సాంకేతికంగా అభివృద్ధి చెందాలని, ప్రతి ఆలోచన విధానాన్ని కొత్తగా రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. రేపటి భావి భారత పౌరులుగా సమాజానికి వచ్చే విద్యార్థులు అన్ని విషయాలలో విశేష ప్రావీణ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణతో కలిగిన విలువలను ఉపాధ్యాయులు బోధిస్తారని, విద్యా వృక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్ లో అగ్రస్థానంలో నిలబడుతారని పేర్కొన్నారు. అనంతరం ఆటల పోటీలలో విజయం సాధించిన చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. రాష్ట్ర స్థాయిలో విద్యా వృక్ష్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ కి స్టేట్ అవార్డు రావడం చాలా గొప్ప విషయమని యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అవార్డులు మరెన్నో రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ శంకర్ నారాయణ్, మధుగిరి మునిసిపల్ వైస్ చైర్మన్ జి.ఆర్. సుజాత, విద్యా వృక్ష్ పాఠశాల కార్యదర్శి ఎమ్.ఎస్. సందీప్ నారాయణ్, ప్రధానోపాధ్యాయురాలు ఎన్. లావణ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలి

### -అహమ్మద్ నగర్ లో వార్డు పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం పట్టణ అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కోరారు. శనివారం వార్డు పర్యటనలో భాగంగా పట్టణంలోని అహమ్మద్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు ఏర్పాటు చేయాలని, కాలువలు లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీధి దీపాలు వెలగడం లేదని తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా నూతన రహదారుల ఏర్పాటు, కాలువలు నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్ల తో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ రేష్మా భాను, రాఘవేంద్ర, పట్టణ టీడీపీ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అన్వర్, టీడీపీ నాయకులు కిరోసిన్ బాబు, సాదిక్, టింబర్ రాజు, వెంకటేష్, షబ్బీర్ , అబ్బు, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 22న జాతీయ విద్యా విధానంపై వర్క్ షాప్

### -డిగ్రీ కళాశాలల్లో సింగిల్ మేజర్ కోర్సులు, ఆన్ లైన్ అడ్మిషన్ల ప్రక్రియపై అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఎస్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 22వ తేదీన జాతీయ విద్యా విధానం - 2020 ఉన్నత విద్యా రంగంలో మార్పులు, డిగ్రీ కళాశాలల్లో సింగిల్ మేజర్ కోర్సులు, ఆన్ లైన్ అడ్మిషన్ల ప్రక్రియ అనే అంశాల గురించి జిల్లాలోని జూనియర్ కళాశాల అధ్యాపకులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. శనివారం ఆమె ఇందుకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య డైరెక్టర్ డా. నారాయణ భరత్ గుప్తా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి, ఉన్నత విద్య ప్రాంతీయ సంచాలకులు డా. జి. రవీంద్రనాథ్, శ్రీ సత్య సాయి జిల్లా డిఐఈఓ యన్. చెన్నకేశవ ప్రసాద్, కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హాజరవుతున్నారన్నారు. నూతన విద్యా విధానం ప్రకారం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్టులో చేరబోయే విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు కావాల్సిన అవగాహన కోసం అధ్యాపకులకు ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లాలోని జూనియర్, ఒకేషనల్, మోడల్ కాలేజ్, కేజీబీవీ, రెసిడెన్షియల్ కళాశాలల నుండి అధ్యాపకులు హాజరై, వర్క్ షాప్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సింగిల్ మేజర్ పై నిష్ణాతులైన అధ్యాపకులు డా. జితేంద్ర, డా. డివి చలపతి లు హాజరై అవగాహన కల్పిస్తారన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు సహకరించి, ప్రతి కళాశాలకు ఇద్దరు చొప్పున అధ్యాపకులను కార్యక్రమానికి హాజరయ్యేలా అనుమతించాలని సూచించారు.

## కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు. భగవాన్ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీ లు. శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మొదటి బహుమతి . బి. అఖిల సౌజన్య. రెండవ బహుమతి కె గురు మహేశ్వరి. మూడవ బహుమతి .షేక్ నజీమున్నిసా. మెమెండో. ప్రశంసా పత్రం. కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థులు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ. శ్రీ పుట్టపర్తి సాయిబాబా భగవంతుని స్వరూపమని ఆయన. వైద్యం. విద్య. తాగునీటి సమస్యపై రెండు తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల అవసరాలకు ఇబ్బందులు పడకుండా చేయడం జరిగిందని. సామాన్య ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యి చనిపోతుంటే .వారికి ప్రత్యేక ఆసుపత్రులను నిర్మించి ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు. మరియు ఇతర ఆపరేషన్లు. చేసి ప్రాణాలను కాపాడడం జరిగింది అని. విద్య కోసం అనేక మెడికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలలను మరియు స్కూళ్లను . ఏర్పాటు చేసి పేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కల్పించా రూ అని. భారతదేశంలోనే కాక ప్రపంచంలో నీ.120 దేశాల్లో లక్షలాదిమంది ఆయన భక్తులు ఉన్నారని. దేశ ప్రధానులు. రాష్ట్ర ప్రతులు. ముఖ్యమంత్రులు. ఇతర దేశ ది. నేతలు. అధ్యక్షులు ఎంతోమంది సాయిబాబాని. దర్శించుకుంటున్నారని. ఆయన మహిమల వల్ల ఎంతోమంది ప్రయోజకులయ్యారని. ఆయన ఆశీస్సులు పొందిన వారికి మంచి జరుగుతుందనే నమ్మకంతో కోట్లాదిమంది భక్తుల విశ్వాసం అని నాగార్జునరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ ప్రభాకర్. యోగేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి. అమర్నాథ్ రెడ్డి. పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ రుణాల కోసం చలో కలెక్టరేట్

### ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయకపోతే ఉద్యమం తప్పదు-డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మానియేలు హెచ్చరిక

ప్రజాభూమి పోరుమామిళ్ల :



దేశంలో రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలకు ఎన్డీఏ కూటమి అనే చెదలు పట్టిందని దీనివలన దళితులు అభివృద్ధి కుంటూ పడటంతో పాటు దళిత గిరిజనులపై దాడులు అధికమయ్యాయని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానుయేలు ప్రభుత్వాన్ని .గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. శనివారం నాడు అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన దళిత హక్కుల పోరాట సమితి సమావేశంలో ఇమ్మానియేలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో దళితుల స్థితిగతులు ఆగమ్య గోచరంగా ఉన్నాయని, ఎప్పుడు బడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ దళితుల పై దాడులు హత్యలు అత్యాచారాలు అధికమయ్యాయని, దేశంలో దళితులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని బ్రతికే స్థితి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని, రక్షించాల్సిన వ్యవస్థ కూడా అగ్రవర్ణ పెత్తముదారులకే కొమ్ముకాసి దళితులకు న్యాయం చేయడంలో పక్షపాతం చూపుతున్నారని వాటిని ఎదుర్కోవాలంటే దళితులందరూ ఏకమై ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నాడు. దళితులు పోరాటాలు చేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించుకుంటే ఆ చట్టాన్ని కూడా తుంగలో తొక్కి నారని,దళితులకు రుణాలు దక్కాలంటే పోరాటమే శరణ్యమని ఈనెల 29 న జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చాడు. అనంతరం దళిత హక్కుల పోరాట సమితి పోరుమామిళ్ల మండల కమిటీ ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా రవి, ప్రధాన కార్యదర్శిగా బాల ఓబయ్య తో పాటు 12 మందితో కమిటీ ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ బద్వేలు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మాగిపోగు ప్రసాద్, గూడూరు పెంచలయ్య, సిపిఐ పోరమామిళ్ల మండల సహాయ కార్యదర్శి కేశవ, బి కోడూరు మండల కార్యదర్శి ప్రసాదు, కాశి నాయన మండల కార్యదర్శి చెన్నయ్య, ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్ , రాయప్ప, మానవ హక్కుల సంఘం ముత్యాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు జగనన్న ముందస్తు జన్మదిన వేడుకలు

### ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు

ప్రజాభూమి,పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ ముందస్తు జన్మదిన వేడుకలను మాజీ చైర్మన్ ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్, నూరుల్లా, చంద్రమౌళి, ముస్లిం మత పెద్దలు హాజరై జగన్ జన్మదిన వేడుకల కేకును కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల సృష్టికర్త, జనహృదయ నేత, మనసున్న మారాజు జగన్మోహన్ రెడ్డి ముంద స్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం, ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన ముందస్తు పుట్టినరోజు వేడుకల్లో ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు తప్పు చేశామని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఎదురు చూస్తు న్నారన్నారు. నవరత్నాలతో ఎంతో లబ్ధి పొందామ ని,ఈ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అందలేదని ప్రజలు వాపోతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ నారాయణస్వామి, వీరారెడ్డి, అంబకపల్లి బాలుడు, కనక, చెన్నూరు కార్తీక్, శ్రీరాములు, గంగిరెడ్డి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘన-ద్రవ వ్యర్థ నిర్వహణ, హరిత ఉపాధిలపై అవగాహన

ప్రజాభూమి,పులివెందుల



స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర నెలవారీ కార్యక్రమాల భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఘన-ద్రవ వ్యర్థ నిర్వహణ, హరిత ఉపాధి లపై అవగాహన కార్యక్రమము మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదర్వంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంకు ముఖ్య అతిధిలుగా రెవెన్యూ డివిషనల్ అధికారి చిన్నయ్య, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్,రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ భాష లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సి పాలిటీ పరిధిలో రోటరీ పురంలో ఉన్న ఎస్టీపి వద్ద యువత, ఎస్ ఎచ్ జి,శానిటేషన్ కార్మికులు, వ్యర్థ సేకరించేవారికి ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పించారు. మురుగునీటి ప్రాసెసింగ్, నిర్వహణను ప్రత్యక్షంగా చూపించారు.గృహస్థా యి వర్గీకరణ, హరిత శక్తిప్రతి వార్డులో డోర్-టు- డోర్ ప్రచారం, డెమో కార్యక్రమాల ద్వారా వ్యర్థాల వేర్పాటును ప్రోత్సహించి, అమలును బలపరి చారు.మున్సిపాలిటీ తరఫున భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించబ డతాయని, ప్రజల పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్. హాఫీ జుల్లా,కౌన్సిలర్ లు పార్నపల్లి కిషోర్,కోడి రమణ, రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ చంద్ర మౌళి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ పురపాలక పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డిని పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి రెడ్డి

ప్రజాభూమి, వేముల



కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డిని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. జయరామిరెడ్డి కి గత కొన్ని రోజులుగా ఆరోగ్యం సరి లేకపోవడంతో ప్రయివేటు హాస్పిటల్లో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి



తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి రెడ్డి జయరామి రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ల సలహాలు సూచనలు పాటిస్తూ తొందరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తొందరగా కోలుకొని టిడిపి పార్టీ కి తమ విలువైన సేవలు, సూచనలు, సలహాలు అందించి పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జయరామిరెడ్డి ని కోరారు. జయరామిరెడ్డి ని పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు మహమ్మద్ షబ్బీర్, చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగ్) తదితరులు ఉన్నారు.

## మహిళల భద్రత పై అవగాహన

### - సీఐ టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె




జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలం లోని తాళ్లపల్లె గ్రామం లో మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, అత్యవ సర పరిస్థితుల్లో 112 డయల్ చేయడం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు తదితర అంశాలపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ.నరసింహులు మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తున్నదని తెలిపారు.ఎలాంటి ఆపదలు ఎదురైనా భయపడకుండా వెంటనే 112కు ఫోన్ చేసి పోలీసుల సహకారం పొందాలని సూచించారు.పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని, బాల్య వివాహాలు సమాజ భవిష్యత్తును దెబ్బతీస్తాయని సూచించారు.అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల శారీరక, మానసిక నష్టం కలుగుతుందని తెలియజేశారు. గ్రామస్తులు పోలీసు శాఖతో సహకరించి, చట్టాల అమలులో భాగస్వాములుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన సంబరాలు: అభిమానుల ఉత్సాహానికి అవధుల్లేవు!

ప్రజా భూమి తొండూరు:





వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని బెంగుళూరులో డివి శశికాంత్ రెడ్డి అనుచరులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఉత్సాహం, ఐక్యత, అభిమానంతో నిండిపోయాయి.

**కేక్ కట్‌తో మొదలైన సంబరాలు :** జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి వైఎస్ జగన్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అభిమానులు గుర్తుచేశారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, నాయకత్వ గుణాలను ప్రశంసిస్తూ మరింత శక్తి, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకలు వైఎస్ జగన్‌పై అభిమానాన్ని మరోసారి చాటిచెప్పాయి.

## నూతన భవన నిర్మాణం కోసం ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రూ.25 వేలు విరాళం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గ సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవనం విషయం తెలుసుకున్న సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 54 జన్మదినం సందర్భంగా లింగాల మండల కేంద్రంలోని వనంబావి శైవ క్షేత్రం ఆవరణ లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కొరకు 25 వేలు విరాళాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు వైకాపా పులివెందుల నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులు , ఆర్ టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్ సి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవల విస్తృతి కొరకు భవన సముదాయ నిర్మాణం చేయడం అభినంద నీయం అని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ భవన నిర్మాణం కొరకు నావంతు బాధ్యత గా 25 వేల రూపాయలు అందజేస్తున్నానని, భవిష్యత్ లో అవసరం మేరకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నూతన భవన సముదాయ నిర్మాణంలో భాగస్వా ములైన సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి లింగాల మండల కో. ఆర్డినేటర్ మస్తాన్ బాషా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవి రెడ్డికి ము న్సిపల్ విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు - డా. జీలాన్ భాష

ప్రజాభూమి, కడప సిటీ:



శనివారం 39వ డివిజన్ శివా రు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు సరిగా వెలగని కారణంగా ఆ ప్రాంత ప్రజలు చిమ్మ చీకటిలో ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ జిలాన్ భాష ఎమ్మెల్యే, సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబం ధిత అధికారులు వెంటనే స్పం దించి విద్యుత్ దీపాలను ఈ రోజు అమర్చి ఆ ప్రాంతానికి వె లుగులు నింపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవా దములు తెలిపారు. ఈవెలుగు ల వలన ఆ ప్రాంతంలో జరిగే అసాంఘిక కార్య కళాభాలకు అడ్డుకట్ట పడిందన్నారు. ఎక్క డ సమస్య ఉన్న ఈ కూటమి ప్రభుత్వం స్పందించి కడపను స్వచ్ఛ కడపగా తీర్చి దిద్దటాని కి ఎల్లవేళలా కృషి చేస్తుంది అన్నారు.సమస్యను తెలియపరి చిన వెంటనే పరిష్కరించడాన్ని 39వడివిజన్ ప్రజలు హ ర్షిస్తున్నారు.ప్రజల కోసం,కడప అభివృద్ధి కొరకే పనిచేయడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్య కర్త,నాయకుడి లక్ష్యం అని అయన అన్నారు.

## కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం

ప్రజాభూమి, కడప సిటీ:



శనివారం ఉదయం కడప ము నిసిపల్ కమిషనర్ కార్యాల యంలో జరిగిన సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మా ధవి రెడ్డి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగర అభివృద్ధి, ప్రజల సమస్యలు, జరుగుతు న్న పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఎమ్ ఎల్ ఎ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమ ర్థంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ కడప నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమ ని మాధవి రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ క మిషనర్,గవర్నమెంట్ సమ న్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరపత్రాలను ఆవిష్కరించిన డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉన్న కార్గో కార్యాలయంలో శనివారం డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆర్టీసీ కార్గో మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం 2021 డిసెంబర్ 01 నుండి ప్రారంభమైన డోర్ డెలివరీ సేవలు నేటి వరకు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నా రు. అందులో భాగంగా ఈనెల 20 నుంచి ప్రచార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపా రు. 84 పట్టణాలకు పది కిలోమీటర్ పరిధిలో 50 కేజీల బరువు గల పార్శిళ్లను కూడా తక్కువ ఖర్చుతో సురక్షితంగా డోర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. బుక్ చేసిన ప్రతి పార్శిల్ కు భీమా సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె







రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారముగా స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణం ద్వారా కలిగే అవకాశములు అంశం మీద ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలియచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మన సమీపంలో లభించే వ్యర్థాలను గుర్తించి, వాటిని ఉపయోగించి పునః ప్రక్రియను జరిగించి, వ్యర్థాల ద్వారా కలిగే కాలుష్యాన్ని నివారిస్తూ క్రొత్త వస్తువులను చేయగలిగినప్పుడు పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని, ఈ దిశగా మనమందరం ఆలోచించాలని తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా.ఎమ్.ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పర్యావరణం మీద విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు లను పరిశీలించి బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కే. సతీష్, అధ్యాపకులు డా. సి.మల్లేశ్వరమ్మ, డా.ఎల్. నాగలక్ష్మి దేవి, డా.మాధవరావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైద్యనాథ్ ను సన్మానించిన తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యునిగా పని చేయు చున్న డాక్టర్ వేమవరం వైద్యనాథ్ ఇటీవల ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక కమిటీ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఐచర్ రమణ, నాగరాజు లు వైద్యనాథ్ ను శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ప్రాజెక్టు పోస్టులు

## -తాత్కాలిక నియామకాల కోసం దరఖాస్తుల ఆహ్వానం...

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి :




శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో అమలులో ఉన్న ఒక ముఖ్యమైన ప్రాజెక్టుకు సంబంధించి పలు తాత్కాలిక పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్విమ్స్ రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా వెల్లడించారు. యురేనియం కార్పొరేషన్ టెలింగ్ చెరువు సమీపంలోని గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల ఆరోగ్య పరిస్థితి, వ్యాధుల ప్రాబల్యం, అలాగే వారి సామాజిక సాంస్కృతిక స్థితిగతులపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. పోస్టుల వివరాలు... రిసెర్చ్ సైంటిస్టు - (మెడికల్) : 03 టెక్నికల్ సపోర్ట్ - (మెడికల్ సోషల్ వర్కర్ / ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు) : 09 నర్స్- (జూనియర్ నర్స్ / మహిళా హెల్త్ విజిటర్) : 09 టెక్నికల్ సపోర్ట్ - (డేటా ఎంట్రీ ఆపరేటర్) : 01. ఈ అన్ని పోస్టులు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ 12 జనవరి 2026 (సోమవారం) దరఖాస్తు ఫారం, అర్హతలు, ఎంపిక విధానం తదితర పూర్తి సమాచారం కోసం స్విమ్స్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్విమ్స్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి :



గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారిలో గల నారాయణ కళాశాల సమీపంలో శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతుడు వయస్సు సుమారు 40 సంవత్సరాలు కలిగిఉంటాడని, తెల్లని బ్లూ లైన్లు గీ్రలు కలిగిన టీషర్టు, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుని వద్ద ఆధారాలు ఏవి దొరకలేదు. చంద్రగిరి ఎస్సై ప్రవల్లిక మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిసినవారు సిఐ సురేష్ కుమార్ సెల్:94407 96760, ఎస్సై ప్రవల్లిక సెల్ 76718 45685నెంబర్ లకు ఫోన్ చేయవలసిందిగా పోలీసులు కోరారు.

# తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి :



మండలం లోని తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ భారత్ కార్యక్రమం మొదట గ్రామమును పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞా చేశారు తరువాత గ్రామ వీదిలో రోడ్లు ఊడ్చడము,గ్రామ ప్రజలకు




చెత్త ను క్లీన్ చేశారు ,చెత్తను పంచాయతీ వాహనములో వేయడము గురించి అవగాహన కల్పించారు తరువాత ఆదివారము ఉదయం చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కల గురించి గ్రామ ప్రజల కు తెలియజేశారు. ఈ కార్యక్రములో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ,సీపురులతో రోడ్లు ఊడ్చము, లాంటి కార్యక్రమములు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి,సర్పంచి యన్.సుబ్రామి రెడ్డి,ఉప సర్పంచి బి.గోపాల్ రెడ్డి,టిడిపి నాయకులు ఓ.కేశవులు శెట్టి,జి.సుబ్రమణ్యం, ఎస్.వెంకటేశ్ నాయుడు, మాజీ యం పిటిసి ఎస్.సరస్వతి. మనోహర్, టి.లక్ష్మీనారాయణ, యోగానంద రెడ్డి,సంగమిత్ర పద్మమ్మ, వెంకటమ్మ, మహిళా గ్రూపు సభ్యులు, అరుణ్ కుమార్,మోహన్, వినయ్ కుమార్, చత్రపతి, పంచాయతీ,సచివాలయము సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి రక్షణ పొందండి...

## - ట్రాఫిక్ అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి :

తిరుపతి స్థానిక బైరాగి పట్టెడలోని శ్రీ చైతన్య స్కూల్ ఐపీఎల్ బ్రాంచ్ నందు ట్రాఫిక్ అవేర్నెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని,18 సంవత్సరాల లోపు పిల్లలు డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రాణాలు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. యువత మితిమీరిన వేగంతో వెళుతూ ప్రమాదాల బారిన పడుతూ కుటుంబ సభ్యులకు దుఃఖం మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేగం అనర్ధదాయకమని హితవు పలికారు. విద్యార్థులకు పలు రకాల రోడ్డు నియామకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనలక్ష్మి,ఏవో రవి బాబు, డీన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించి పేదల హక్కులను కాలరాస్తూ పార్లమెంట్లో పెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును ఉపసంహరణ చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో జాతిపిత మహాత్మాగాంధీ పేరు తొలగించి, పేదల హక్కులను కాలరాస్తూ పార్లమెంట్లో పెట్టిన 2025 ఉపాధిహామీ బిల్లును ఉపసంహరణ చేయాలి . రాష్ట్ర ప్రజా సంఘాల పిలుపు లో భాగంగా ఈరోజు మండల కేంద్రమైన కేవీబీ పురం అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ. 2 దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తూ ఆర్థిక స్వావలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామ్య బంధనాల నుండి స్వాతంత్రతను కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక, సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం 2005ను రద్దుచేసి, ఆ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025ని కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలురైతు సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీని హత్యచేసిన గాడ్సే వారసులు గాంధీజీ పేరు స్థానంలోజి రాంజీ పేరుమార్చి చట్టం యొక్క స్ఫూర్తిని దెబ్బతీసిన ఎన్డీఏ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించారు . గ్రామీణ ఉపాధిహామీ చట్టం 2005ను యథా ప్రకారంగా అమలు చేసి కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని, కుటుంబానికి 200 రోజులు పని చూపించాలని రోజు వేతనం రూ.600లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మనదేశంలో గ్రామీణ నిరుద్యోగం, పెరుగుతున్న పేదరికం, వ్యవసాయ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టడానికి ఆనాడు వామపక్ష పార్టీల ఒత్తిడితో గ్రామీణ ఉపాధిహామీ చట్టం వచ్చింది. ఈ చట్టంలో ఉన్నటువంటి కీలక అంశాలను చట్టానికి గుండెకాయ లాంటి క్లాజులను తొలగించి ఉపాధిహామీ చట్టం స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసింది. 2005 చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి 90% నిధులు కేటాయిస్తే రాష్ట్రాలు కేవలం 10% మాత్రమే కేటాయించాలి. కానీ నేడు ఈ స్థానంలో ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రం 60%, రాష్ట్రాలు 40% భరించాలని సవరణ చేసింది. (ఈశాన్య రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా) ఉదాహరణకు మన రాష్ట్రానికి ఏడాదికి సుమారు రూ.7,000 కోట్లు ఉపాధి హామీలో ఖర్చు చేస్తున్నారు. ఇందులో 10% అంటే రూ.700 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేది. నేడు రూ.7,000 కోట్లలో 40% అంటే రూ.2800 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఇప్పటికీ రాష్ట్రం విడిపోయి అప్పుల ఊబిలో కూరుకున్న మన రాష్ట్రానికి ఇది సాధ్యమవుతుందా అంటే



ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేయకుండా రాష్ట్రాలమీద నెపం మోపి పరోక్షంగా చట్టం యొక్క స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చిందని జనార్ధన్ అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేశ్వరి మండల కార్యదర్శి నాగలపురం నాగరాజు మాట్లాడుతూ చట్టంలో ప్రతికుటుంబం ఏడాదికి 100 రోజులు వాళ్లకు అవసరం అన్నప్పుడు ఇతర ఏ పనులు లేనప్పుడు ఏడాదిలో ఎప్పుడైనా పనిపొందే హక్కు 2005 చట్టంలో ఉంది, నేడు ఈ వంద రోజులు పని గ్రామీణ పేదలు కోరినప్పుడు కాకుండా ప్రభుత్వం నోటిపై చేసిన ప్రాంతాలలో 60 రోజులు ఉపాధి పని చేయడానికి వీలులేదని చట్టాన్ని మార్చివేసింది ఈ సాకుతో ఇప్పటికే ఈచట్టంపట్ల అసహనం వ్యక్తం చేస్తున్న సంపన్న వర్గాలు అధికారులపై ఒత్తిడిచేసి వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా అడ్డుకునే అవకాశం ఉంది. మూడవ అంశం 100 నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతుంది. కానీ కేంద్ర ప్రభుత్వం దీనికి తగ్గట్టు నిధులు పెంచాలని గ్యారెంటీలేక ఈ చట్టాన్ని పథకంగా మార్చి చట్టం యొక్క స్ఫూర్తిని రద్దుచేసింది. నాలుగో అంశం జాతిపితగా పిలుచుకునే మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో పరోక్షంగా తమ మత భావాలను రెచ్చగొట్టే విధంగా 150 కోట్ల భారత ప్రజలకు రాజ్యాంగం కల్పించిన లౌకిక తత్వానికి విరుద్ధంగా జీ రామ్ అని పేరు వచ్చేలా పేరు మార్చి అసలు శిశలైన గాడ్సే వారసులుగా నిరూపించుకున్నది. వీటితోపాటు కనీస సౌకర్యాలు, పనిచేసే చోట ప్రమాదాలు జరిగినా, వేతనాలు ఆలస్యమైనా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యతా అని చెప్పి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నదని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం కెవిబి పురం మండల కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ ఒకేసారి ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేస్తే దేశవ్యాప్తంగా ప్రజలు తిరగబడతారనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని పరోక్షంగా నీరుగార్చడానికి గ్యారెంటీ స్థానంలో మిషన్ అని తేవడం కేంద్ర ప్రభుత్వం నిధులు తమ బాధ్యత నుండి తప్పుకోవడం, మౌలిక సదుపాయాలను తుంగలో దొక్కడం, వ్యవసాయ కార్మికులు కోరినప్పుడు పని కాకుండా ప్రభుత్వం దయాదాక్షిన్యాలపై పని ఇవ్వాలని మౌలిక అంశాలకు తిలోదకాలు ఇచ్చి పరోక్షంగా చట్టంయెక్క స్ఫూర్తిని కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం దెబ్బతీసింది. కాబట్టి ఈ విధానానికి వ్యతిరేకంగా 2005 చట్టాన్ని యధావిధంగా అమలు చేయాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పూర్ణమ్మ శివ శంకరి నాగమ్మ భారత జ్ఞానమ్మ వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

## పల్స్ పోలియో అవగాహనపై ర్యాలీ - జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి :



జాతీయ ఇమ్మునైజేషన్ సందర్భంగా ఎన్.ఐ.డి. ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నుండి ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన ర్యాలీను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 26, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు 58 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల




పరిధిలలో లక్ష్యం సాధించవలసిన 5 సంవత్సరము ల లోపు పిల్లలు 2,59,843 మంది కాగా, వీరందరికీ పోలియో చుక్కలు అందించుటకు గాను 1868 పో లియా బూతులను ఏర్పాటు చేయటం జరిగినది మరియు 84 మొబైల్ బూతులను, 59 ట్రాన్సిస్టర్ బూతులను కూడా ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లాలో గుర్తించిన 155 హై రిస్క్ సైట్లలో 2029 మంది 5 సంవత్సరములలోపు పిల్లలు ఉన్నట్లు కనుగొనడం జరిగినదిఅని, వీరందరూ కూడా తప్పనిసరిగా పైన ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించుకునే విధంగా అందరు సహకరించి జిల్లాను 100% లక్ష సాధన దిశగా తీసుకువెళ్లాలని కోరినారు. పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా నిర్మూలించాలి అంటే ప్రతి ఒక్కరూ తన వంతు సహకారాలు అందించాలని తెలియజేసినారు. ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు . డిసెంబర్ 21న పోలియో చుక్కలు వేయించుకో లేని వారి కోసం డిసెంబర్ 22 23 తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కలు వేస్తారని తెలియజేశారు భారతదేశం పోలియో రహిత దేశముగా తన స్థితిని నిలబెట్టుకోవటానికి ఈ కార్యక్రమము ఎంతో కీలకమైనదని తల్లిదండ్రులు ఈ అపూర్వ సదవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలను పోలియో కేంద్రమునకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలన్నారు ర్యాలీలో డాక్టర్ శాంతకుమారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, డాక్టర్ మురళీకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టంలో మార్పులు అంగీకరించం

## - మహాత్మా గాంధీ పేరు తొలగించొద్దంటు నిరసన

ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ :

మండలంలో లోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసి, గాంధీ పేరు తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బి ఎన్ కండ్రిగ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నలుగురి రమణయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో జీరామ్ జీ పేరుతో కొత్త పథకం తీసుకొస్తూ వ్యవసాయ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పార్లమెంటులో సంవత్సరానికి 125 రోజుల పని కల్పిస్తామని ప్రజలను నమ్మించి, చట్టం స్థానంలో కేంద్ర ప్రాయోజిత పథకంగా మార్చడం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణాలపై నడిచేలా చేస్తున్నారని




ఆరోపించారు. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం, కేవలం 10 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నదని గుర్తు చేశారు. కానీ ప్రతిపాదిత కొత్త పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే నిధులు మంజూరు చేసి, మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తుందని తెలిపారు. ఈ లెక్కన రాష్ట్రానికి సంవత్సరానికి సుమారు 7 వేల కోట్ల రూపాయలు వస్తే, అందులో 2,800 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికే అప్పుల భారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అంతటి నిధులు సమకూర్చలేక ఈ పథకాన్ని అటకెక్కించే పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకే 125 రోజుల పని అంటూ ప్రకటించి, వ్యవసాయ పనుల కాలంలో 60 రోజుల పనిపై నిషేధం విధించడం దుర్మార్గమని విమర్శించారు. దీంతో ఈ పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టానుసారంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మేధావులు, ఉద్యోగులు, కూలీలు అందరూ దీనిని ఖండించి, పాత విధానంలోనే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో భాగంగా ఉపాధి హామీ చట్టం నకిలీ బిల్లును దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిన్న గురవయ్య, తిరుపాలు, మండల నాయకులు సుబ్బయ్య, జేకే రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 100% పల్స్ పోలియో విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి నియోజకవర్గంలోడిసెంబర్ 21న (ఆదివారం)నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అధికారులకునూరు శాతం లక్ష్యంగాపల్స్ పోలియో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు మార్గదర్శకాలుజారీ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె, ప్రతి వార్డులో ఉన్న 0 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా చూడాలి. ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకుండా వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేయాలి. అలాగేపోలియో కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రులు, పిల్లలు ఎండకు ఇబ్బంది పడకుండా షామియానాలు, కుర్చీలు మరియు చల్లని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రజలను గౌరవంగా పలకరించి, వారికి అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ఆప్యాయంగా పోలియో చుక్కలు వేయాలని,వైద్యాధికారుల సూచనలను సిబ్బంది తూచా తప్పకుండాపాటించాలన్నారు. డిసెంబర్ 21న ఏదైనా కారణం చేత కేంద్రాలకు రాలేని వారి కోసం, ఆరోగ్య సిబ్బంది డిసెంబర్ 22 మరియు 23 తేదీలలో ప్రతి ఇంటికీ వెళ్లి పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించి, విజయవంతం చేయడంలో కూటమి కార్యకర్తలు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

**నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య అవగాహన మరియు సూచనలు:** పోలియో అనేది నయం చేయలేని వ్యాధి, కానీ పోలియో చుక్కల ద్వారా దీనిని పూర్తిగా నివారించవచ్చు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా చుక్కలు వేయించాలి. గతంలో ఎన్నిసార్లు పోలియో చుక్కలు వేయించినా, ప్రభుత్వం నిర్వహించే ప్రతి విడతలోనూ మళ్ళీ వేయించడం తప్పనిసరి. దీనివల్ల పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 ఏళ్ల వయస్సు వరకు ఉన్న పిల్లలందరికీ ఈ చుక్కలు రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఒక్క బిడ్డ కూడా మిగిలిపోకూడదు - పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

# రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్

ప్రజభూమి ప్రతినిధి,వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు కేంద్రం నందు కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందికి గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులు పెంపునకు సాంకేతిక వ్యూహాలు అనే అంశంపై ఈరోజు శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పరిపాలన అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామపంచాయతీల ఆర్థిక స్వావలంబన సాధనలో సాంకేతిక పద్ధతుల ప్రాధాన్యతపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్స్ పాల్గొని, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంపొందించడానికి అవసరమైన ఆధునిక విధానాలు,ప్రణాళికలు, అమలు వ్యూహాలపై విపులంగా శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సచివాలయ సిబ్బంది నైపుణ్యాలు మెరుగుపడి,గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో డబ్బులు మీకు.. జబ్బులు ప్రజలకా?

**• డ్రైనేజీ సమస్యతో కంపుకొడుతున్న బస్టాండ్ • కనీస మౌలిక వసతులు కల్పించాలి**

**• సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి. దుర్గాభవాని డిమాండ్**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి :

తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు దిగాలంటేనే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఇంటిపేరు కస్తూరి అయినా ఇంట్లో గబ్బిలాల కంపు ఉన్నట్టుగా బస్టాండ్ పరిస్థితి తయారైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి. దుర్గాభవాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం సిపిఐ నగర కార్యదర్శి జె. విశ్వనాథ్ నాయకత్వంలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ధర్నాలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన దుర్గాభవాని తిరుపతిని పవిత్ర పుణ్యక్షేత్రం, స్మార్ట్ సిటీ అని ప్రచారం చేసుకుంటున్నా, ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి మాత్రం పేరు గొప్ప ఊరు దిబ్బా అన్నట్టుగా ఉందని విమర్శించారు. 70 వేల మంది రాకపోకలు కనీస వసతులే లేవు తిరుపతికి రోజూ 70 వేల మందికి పైగా భక్తులు, ప్రయాణికులు వస్తూ పోతూ ఉంటారని, అలాంటి కీలక ప్రదేశంలో కనీస మౌలిక వసతులు లేకపోవడం దారుణమన్నారు. బాత్రూముల్లో నీళ్ల లేకపోవడం, శుభ్రత లోపించడం వల్ల భక్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్య ధోరణితో ప్రజలకు అనారోగ్యాలు వస్తే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు... సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఏ. విమల, జిల్లా కార్యదర్శి ఈ. మురళి మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యానికి ప్రయాణికుల ఆరోగ్యం పట్టడం లేదని, డబ్బులు మీకు జబ్బులు ప్రజలకా? అంటూ మండిపడ్డారు. బస్టాండ్‌లో అవసరమైనన్ని సీసీ కెమెరాలు లేకపోవడంతో మహిళలకు భద్రత లేకుండా పోతోందని, దొంగతనాలు పెరిగిపోతున్నా అరికట్టే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. గతంలో 110 మంది ఉన్న పారిశుధ్య కార్మికులను 64 మందికి కుదించడం వల్లే బస్టాండ్ పరిస్థితి మరింత దారుణంగా మారిందని పేర్కొన్నారు. ప్రయాణికులు పెరుగుతున్న సమయంలో కార్మికులను తగ్గించడం ఏంటని ప్రశ్నించారు.





**బోర్డులో ఐదు.. వసూలు పది :** బస్టాండ్‌లో ఏ వస్తువు కొనాలన్నా డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని, బాత్రూమ్ బోర్డులో ఐదు రూపాయలు అని ఉండగా, పది రూపాయలు ఇస్తే తప్ప ఉపయోగించనివ్వని పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్టీసీ ఆర్ఎం చొరవ తీసుకుని అవసరమైనన్ని మరుగుదొడ్లు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్టీసీ ఆర్ఎం జగదీష్‌కు పార్టీ నాయకత్వం వినతిపత్రం సమర్పించింది. దీనికి స్పందించిన ఆర్ఎం జగదీష్ చూపించిన సమస్యలన్నింటినీ దశలవారీగా, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే. రాధాకృష్ణ, జె. విశ్వనాథ్, బండి చలపతి, వి. ఉదయ్ కుమార్, బి. నదియా, వి. జయలక్ష్మి, నగర కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎన్.డి. రవి, ఆర్. బలరాం, కె. పద్మనాభ రెడ్డి, మహేంద్ర, ఎం. రామకృష్ణ, సాయి కుమార్, చిన్నం కాళయ్య, ప్రవీణ్, హరికృష్ణ, సి. రత్నమ్మ, విజయ, ప్రమీల పాల్గొన్నారు.

# తిరుపతి పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ స్టాల్ ప్రారంభం

**• రోడ్డు భద్రతే లక్ష్యం.. హెల్మెట్ బరువు కాదు బాధ్యత**

**• హెల్మెట్ స్టాల్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్**

**• వాహనదారులకు నాణ్యమైన హెల్మెట్లు అందుబాటులోకి తీసుకొచ్చిన తిరుపతి జిల్లా పోలీస్ శాఖ**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి :

తిరుపతి పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద ఐఎస్ఐ మార్కు గల నాణ్యమైన హెల్మెట్ల విక్రయ స్టాల్‌ను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రారంభించారు. వాహనదారుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా, రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాలను నివారించాలనే ఉద్దేశంతో ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ స్టాల్‌లో కేవలం ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లనే సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, నాణ్యత లేని హెల్మెట్లనువాడటంప్రాణాలకు ముప్పని స్పష్టం చేశారు.

**ప్రాణ రక్షణే పోలీస్ శాఖ ధ్యేయం :** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ ఒక బరువు కాదు అది ఒక బాధ్యత. ఆ బాధ్యత మనకోసం మాత్రమే కాదు, మన కుటుంబం కోసం కూడా. మీ కోసం మీ కుటుంబం ఎదురుచూస్తుంది. వారి ఆనందం, భవిష్యత్తు మీ భద్రతపై ఆధారపడి ఉంటుంది అని పేర్కొన్నారు. గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, హెల్మెట్ ధరించిన వ్యక్తి ప్రాణాలతో బయటపడగా, హెల్మెట్ ధరించని మరో వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం ఎంతటి విషాదానికి దారి తీస్తుందో ఇది స్పష్టంగా చూపుతోందన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ప్రమాదకర చర్యలు చేయడం వల్ల, మీతో పాటు ఎదుటివారి కుటుంబాలు కూడా రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఇది పోలీసుల ఆంక్ష కాదని, ప్రజల భద్రత కోసం చేస్తున్న విన్నపమని తెలిపారు.





ఇకపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలు శిక్షలు కూడా విధిస్తామని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇటీవల హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలతో బయటపడ్డ కుటుంబాల ఇంటర్వ్యూలను త్వరలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని, వాటిని గమనించి ప్రజలు హెల్మెట్ ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలని కోరారు. ఐఎస్ఐ మార్కు లేని హెల్మెట్లను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తిరుపతి పోలీస్ పెట్రోల్ బంక్‌లో తక్కువ ధరలకు నాణ్యమైన హెల్మెట్లు విక్రయిస్తున్నామని వివరించారు. ప్రతి సంస్థ, కంపెనీ తమ ఉద్యోగులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించి, తప్పనిసరిగా ధరించేలా సూచించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు), రామకృష్ణచారి (డీఎస్పీ ట్రాఫిక్), భక్తవత్సలం (తిరుపతి డీఎస్పీ), చంద్రశేఖర్ (డీఎస్పీ ఏఆర్), సీఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం -డా.ప్రమీలదేవి సూపరింటెండెంట్ వారి అధ్యక్షతన

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

స్వర్ణా%శీ%ధ్ర పరిసరాలు నివాసాల ద్వారా ఉత్పన్న మయ్యే వ్యర్థలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి వాణిజ్య అవకాశాలు వంటి అంశాలపై స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా.ప్రమీలదేవి తెలిపారు. ఆంధ్ర ప్రతిజ్ఞ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల ప్రభుత్వ ఆదేశాలు మేరకు శనివారం ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నందు స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం డా.రామనారాయణ రెడ్డి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ ఆధ్వర్యంలో డా.ప్రమీలదేవి సూపరింటెండెంట్ వారి అధ్యక్షతన, ఈ కార్యక్రమం పై వైద్య, ఆరోగ్య సెక్యూరిటీ, శానిటరీ సబ్బంది చే స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, హాస్పిటల్ పరిధిలో పరిశుభ్రంగా ఉండాలని, శానిటరి సిబ్బంది ఎప్పటికి అప్పుడు పరిసరాలను గమనించి శుభ్రం చేయాలని, శానిటరీ సిబ్బంది పై పర్యవేక్షణ వుండాలని, పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం అని, బయో మెడికల్ వేస్టేజ్ పద్ధతి ప్రకారం నిర్వహించడం, హాస్పిటల్ లో పేషెంట్స్ కు ఉపయోగించిన వ్యర్థలను సపరేట్ గా డిస్పో చేయాలని, వీటిని ఇన్ఫెక్షన్ కంట్రోల్ టీం మానిటర్ చేసి, వారికీ ఎప్పటికప్పుడు గైడ్ చేయాలని, హాస్పిటల్ పరిశుభ్ర%శీ%గా ఉండాలి ని డా ప్రమీల దేవి సూపరింటెండెంట్ నర్సింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రామ నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, రోగ్యాంగా వుండాలంటే ఎక్కువ దూరం నడవడం, పరిశుభ్రమైన ఆహారం, మంచి నిద్ర, యోగా, ధ్యానం, కండరాల కదలిక, తరచుగా వైద్య, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆహారం వండే ముందు, తినే ముందు, మరుగుదొడ్లు కి పోయిన తరువాత చేతుల ను శుభ్ర%శీ%గాకడుక్కోవాలని వాష్ రూమ్, మరుగుదొడ్లు లోనే మూత్రం పోయాలని, పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డా శ్రీనివాసులు, డా శ్రీకర్, వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, ఆరోగ్య సిబ్బంది, సానిటరీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, శనివారం సూళ్లూరుపేట పురపాలక సంఘ కార్యాలయంలో పర్యావరణ రంగంలో అవకాశాలు అనే థీమ్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ప్రజలందరూ స్వచ్ఛందంగా నిషేధించాలని పిలుపునిచ్చారు. దుకాణదారులు, ప్రజలు పర్యావరణహితమైన బయో కాంపోస్టబుల్ కవర్లు మరియు జ్యూట్ బ్యాగులను జనపనార సంచులు వాడడం అలవాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, పర్యావరణాన్ని అందించడం మన ప్రాథమిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.





## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు



ఈ కార్యక్రమంలో సేవ్ గ్రీన్కో బ్యాగ్స్ వ్యవస్థాపకులు సయ్యద్ గుల్షన్ పి.పి.టి ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను, బయో కాంపోస్టబుల్ కవర్ల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఎమ్జిఆర్ హ్యాండిక్రాఫ్ట్స్ వ్యవస్థాపకులు ఝాన్సి జ్యూట్ బ్యాగుల ఉపయోగాలు, వాటి ద్వారా లభించే ఉపాధి అవకాశాలను వివరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సన్మానం కార్యక్రమం ఎమ్మెల్యే చేతులు మీదుగా నిర్వహించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పలువురు పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్జిఆర్ హ్యాండిక్రాఫ్ట్స్ సహకారంతో ప్రజా ప్రతినిధులకు, వ్యాపార సంఘాల నాయకులకు, మున్సిపల్ సిబ్బందికి జ్యూట్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, నాయకులు ఎజి కిషోర్, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మెప్మా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేడాం రోడ్ నందు వరి నాట్లు నాటిన కాంగ్రెస్ నేతలు

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిరూరల్

శ్రీకాళహస్తి మండలం, వేడాం మార్గం నందు వ్యవసాయ తూములను ఆక్రమించడం వలన అటుగా వెళ్ళే రహదారిలో వాహనాలు కూడా పోలేని విధంగా రొడ్డు దెబ్బతిన్నది. నేటికీ ఆ మార్గం పూర్తిగా జలమయమై రాకపోకలకు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో రోడ్డు నందు వరి నాట్లు నాటి రోడ్ల దుస్థితిని ప్రతిబింబించేలా వినూత్నంగా నిరసన తెలియజేశారు. అనంతరం ఆ నీటిలో కాంగ్రెస్ నేతలు చేపలు పట్టారు. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఈ మార్గం గుండా నిత్యం వేలాదిమంది జీవనోపాధి కొరకు అత్యవసర సమయాల్లో ఈ రోడ్డు నందు ప్రయాణం చేస్తూ ఉంటారు అని, పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఈ రహదారినీ పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ విధంగా తయారయిందని తెలియజేశారు. అనంతరం తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వేడాం రోడ్డు మార్గం నిత్యం శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు వెయ్యిలింగాలకోన, భైరవకోన, దక్షిణ కాళికాదేవి ఆలయాల సందర్శన నిమిత్తం వేలాదిమంది ప్రయాణం చేస్తున్నటువంటి ఈ మార్గం బాగు చేయడం అత్యవసరమని అదే విధంగా ఈ మార్గం గుండా ప్రయాణం నరకప్రాయంగా, ప్రమాదాలకు నిలయంగా మారిందని, ఈ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, కళ్యాణ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్, మహాలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# చలో విశాఖపట్నం జయప్రదం చేయండి

## – సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర పిలుపు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి :

సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభలు ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్నాయి 4వ తేదీన పెద్ద బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది . ఈ సభలకు వేలాదిగా కార్మికులు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎస్. జయచంద్ర, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చేసి కార్మికులతో జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దీని ఫలితంగా కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుంది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది కానీ ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా దాన్ని అమలు చేసినటువంటి పాపాన పోలేదు 2014లో వేతనం పెంపుదల అప్పటి ప్రభుత్వం చేసింది అప్పటినుంచి అప్పట్నుంచి ఇప్పటివరకు ఎలాంటి వేతనం పెంపుదలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదు దీని ఫలితంగా కార్మికుల యొక్క స్థితిగతులు మార్పు లేకుండా పోయింది నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినాయి కానీ కార్మికుల యొక్క జీవితాలు జీతాలు పెరగడం లేదు. కాబట్టి ఈ రా ఈ అఖిలభారత మహాసభల్లో ఈ అంశాల పైన చర్చించి తీర్మానాలను చేసి భవిష్యత్తు పోరాటానికి నాంది పలుకుతున్నది కాబట్టి ఈ మహాసభలకు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యురాలు చంద్రమ్మ, లక్ష్మి, అనురాధ, మురళి తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రాతో పాఠశాలల అభివృద్ధి

## – వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమిప్రతినిధి – వెంకటగిరిటౌన్

స్వచ్ఛత కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మారినప్పుడే రాష్ట్రం నిజమైన అభివృద్ధి బాటలో నడుస్తుందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల వసతులను మెరుగుపరచి, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారు. శనివారం స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛత అనేది ఒకరోజు చేసే కార్యక్రమం కాదని, నిరంతర బాధ్యతగా మారాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారతారని ఆయన అభిప్రాయపడ్డారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాలు మాత్రమే కాకుండా విద్యా సంస్థల్లోనూ సానుకూల మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.






# నాయుడుపేటలో తొలిసారిగా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ  చొరవతో ఘనంగా నిర్వహణ
- ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజి ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

నియోజకవర్గంలోనక నాయుడుపేటలో మొదటిసారిగా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను నాయుడుపేట జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 300 మంది ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, 34 మండలాల నుంచి 500 మంది విద్యార్థులు, మొత్తం 268 సైన్స్ ప్రాజెక్టులతో పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న శాస్త్రీయ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గదిని తిరిగి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను శ్రద్ధగా పరిశీలించి, వారి సృజనాత్మకతను ప్రశంసించారు. శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సుమారు 2,000 మందికి పైగా తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరై తిలకించారు. విద్యార్థుల ప్రతిభకు, నిర్వాహకుల కృషికి ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను తొలిసారిగా నిర్వహించడం ఒక చారిత్రాత్మక సందర్భంగా నిలిచిందని, ఇది విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆ ఘనత మన ఎమ్మెల్యే నెలల విజయ్ శ్రీ కి దక్కుతుందని మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ టీడీపీ బోర్డు మెంబర్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్. కండ్రిగ మండలంలో డీఎల్‌డీఓ జాల్ రెడ్డి పర్యటన

- ఆయనతోపాటు పాల్గొన్న ఎంపీడీవో వెంకటరత్నమ్మ.
- సాసా కార్యక్రమం, సముదాయ మరుగుదొడ్ల తనిఖీ



ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడుఖండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి (డీఎల్‌డీఓ) శనివారం ఉదయంహోమండల అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో అమలవుతున్న సాసా కార్యక్రమాన్ని పరిశీలించి, దాని అమలుపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జరిగినది ఈ కార్యక్రమానికి మండల స్థయి అధికారులు విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్ మనుసుబహ్మణ్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆఫీస్ నందుహొ ఏర్పాటు చేసిన సముదాయ మరుగుదొడ్లను తనిఖీ చేసి, పరిశుభ్రత నిర్వహణపై సూచనలు చేశారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించి, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో నిర్వహిస్తున్న ఓఎస్ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి, శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల శాఖల అధికారులు, రెవెన్యూ సచివాలయ ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలకు 5జీ వేగం  సాంకేతికతతోనే పారదర్శకత

## -209 మంది టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన  ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమిప్రతినిధి – నగరి



సంక్షేమ పథకాల అమలులో సాంకేతికతను జోడించడం ద్వారా పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా కూటమి  ప్రభుత్వం పనిచేస్తోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్  స్పష్టం చేశారు. శనివారం నగరి ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణలో నగరి , నింద్ర ,విజయపురం మండలాలకు చెందిన 209 మంది అంగన్వాడీ టీచర్లకు ఆధునిక 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణి కార్యక్రమంను  ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్  జ్యోతి ప్రజ్వలని చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి ఈ ఫోన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఎఫ్ ఆర్ ఎస్)ద్వారానే సరకుల పంపిణీ జరుగుతుందని, తద్వారా అవినీతికి ఆస్కారం ఉండదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షించేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన తదితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇదే విషయమై ప్రతిజ్ఞ చేశారు.అనంతరం సిఐ మల్లిఖార్జునరావు హెల్మెట్ వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ల భర్తలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు జీతాలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పెంచేలా చర్యలు తీసుకోవాలణి ఎమ్మెల్యేణి కోరారు. దీంతో తప్పకుండా అంగన్వాడీ టీచర్ల జీతాలు పెంపుపై సి ఎం దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో  ఎంపీడీవో వాణి.మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి. సీఐ మల్లికార్జునరావు.సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని.నగరి టిడిపి పట్టణ అధ్యక్షులు జి. గుణశేఖర్ . కార్యదర్శి శ్రీనివాసన్. పిఏసీఎస్ అధ్యక్షులు బాలాజీ. టిడిపి నాయకులు. సురేష్ నాయుడు.కన్నయ్య.ఎంబి సలీం.శ్రీధర్. ఏ అశోక్. ఆకుల అశోక్. రజిని. సూపర్వైజర్.టి లక్ష్మి.సమిని. ఇందిరా. రేవతి. శ్యామల. అంగన్వాడి కార్యకర్తలు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

## - ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి: డాక్టర్ వి బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్ :



జాతీయ ఇమ్యునైజేషన్ సందర్భముగా 21వ తేదీన ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి  ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నుండి ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన ర్యాలీను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 26, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు 58 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలలో లక్ష్యం సాధించవలసిన 5 సంవత్సరము ల లోపు పిల్లలు 2,59,843 మంది కాగా, వీరందరికీ పోలియో చుక్కలు అందించుటకు గాను 1868 పో లియా బూతులను ఏర్పాటు చేయటం జరిగినది మరియు 84 మొబైల్ బూతులను, 59 ట్రాన్సిస్టర్ బూతులను  కూడా ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లాలో గుర్తించిన 155 హై రిస్క్ సైట్లలో 2029 మంది 5 సంవత్సరములలోపు పిల్లలు   ఉన్నట్లు కనుగొనడం జరిగినదిఅని, వీరందరూ కూడా తప్పనిసరిగా పైన ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించుకునే విధంగా అందరు సహకరించి జిల్లాను 100% లక్ష సాధన దిశగా తీసుకువెళ్లాలని కోరినారు.పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా నిర్మూలించాలి అంటే ప్రతి ఒక్కరూ తన వంతు సహకారాలు అందించాలని తెలియజేసినారు. ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరడమైనది. డిసెంబర్ 21న పోలియో చుక్కలు వేయించుకో లేని వారి కోసం డిసెంబర్ 22 మరియు 23 తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కలు వేస్తారని తెలియజేసినారు. భారతదేశం పోలియో రహిత దేశముగా తన స్థితిని నిలబెట్టుకోవటానికి ఈ కార్యక్రమము ఎంతో కీలకమైనదని తల్లిదండ్రులు ఈ అపూర్వ సదవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలను పోలియో కేంద్రమునకు తీసుకువెళ్లి పోలియో చుక్కలు ఇప్పించాలని కోరినారు. సదరు ర్యాలీలో డాక్టర్ శాంతకుమారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, డాక్టర్ మురలీకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు,  కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నేడు మండలంలో “పల్స్ పోలియో” కార్యక్రమం

## -పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించండి


## -డాక్టర్ కుసుమ..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ కుసుమ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూడిసెంబర్ 21 (ఆదివారం)మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాలలో పోలియో చుక్కలువేస్తారని,అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి.చంద్రగిరి మండలంలో సుమారు 4,500 నుండి 5,000 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా వైద్యాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. గతంలో వేయించినప్పటికీ, నేడు జరిగే కార్యక్రమంలో మళ్లీ వేయించడం అవసరం. తల్లిదండ్రులు తమకు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి” అని డాక్టర్.ప్రియాంక ,డాక్టర్ కుసుమ సంయుక్తముగా కోరారు.ఇందుకు సంబంధించిన బ్యానర్ నుమండల ప్రజా పరిషత్ సమావేశం లో ఎంపీడీవో అమర్ నాథ్ రెడ్డి,ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ఎస్.గౌస్ బాషా,కో ఆప్షన్ సభ్యుడు ఔరంగజేబ్,సమక్షంలో బ్యానర్ ను ఆవిష్కరించారు.

# ఎమ్మెల్యే భాను ప్రకాష్ ను కలిసిన ఎంపీపీ లక్ష్మీపతి రాజు



ప్రజాభూమిప్రతినిధి – విజయపురంజ

ఎంపీపీ నూతనంగా ఎన్నికైన దొమ్మరాజు లక్ష్మీపతి రాజు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను మొట్టమొదటిసారిగా శనివారం సాయంత్రం తిరుపతిలో ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో ఎంపీపీ లక్ష్మీపతి రాజుకు ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు.ఈ  సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని ఎంపీపీకి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రమేష్ రాజు, కోసల నగరం సింగిల్ విండో అధ్యక్షుడు బాబు యాదవ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రమణ్యం రాజు, టిడిపి నాయకులు లోకేష్ రాజు, గుణ భూషణమ్మ, దశరథ రాజు, ముని భాస్కర్ రాజు, గజేంద్ర నాయుడు, సమరసింహారెడ్డి, బాలసుబ్రమణ్యం, నారాయణరాజు, చంద్రశేఖర్ రాజు, బాలాజీ నాయుడు, హరికృష్ణ, జీవరత్నం నాయుడు, బాబు, లక్ష్మయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమం సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ గవర్నర్

## శ్రీ అష్టలక్ష్మి మహా యజ్ఞంలో పాల్గొన్న గవర్నర్ దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కుటుంబ సమేతంగా తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలో శ్రీ బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమం సందర్శించి ఆశ్రమంలో విశేషంగా జరుగుతున్న శ్రీ అష్టలక్ష్మి మహా యజ్ఞం పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రామచంద్రపురం మండలం సి రామాపురం దగ్గర ఉన్న శ్రీ బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమంలో శ్రీ అష్టలక్ష్మి మహా యజ్ఞం పూజ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల పాల్గొన్నారు. ఆశ్రమంలో  ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ బ్రహ్మర్షి గురుజి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి వచ్చిన గవర్నర్ దంపతులను ఆశ్రమ నిర్వహకులు సాదర స్వాగతం  పలికి  స్వామివారి దర్శనం కల్పించి, ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

# భూసార పరీక్ష ఫలితాల పైరైతులకుఅవగాహన కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

తిరుపతి డివిజన్, చంద్రగిరి మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక, ఆహార భద్రతను, ఆరోగ్య భద్రతను కలిగిస్తాయని తెలియజేశారు. చంద్రగిరి మండల వ్యవసాయ అధికారి  విజయ భాస్కర్ మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుందనీ తెలియజేశారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని, రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి, తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మరియు చంద్రగిరి మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్, జిరాక్స్ వితరణ



ప్రజాభూమిప్రతినిధి – విజయపురం

మండలంలోని  శ్రీహరిపురం ప్రాథమిక పాఠశాలకు శనివారం మాజీ ఎంపీటీసీ సభ్యులు కీర్తి పాటీ దశరథ రాజు, ప్రింటర్ను వితరణంగా ప్రధానోపాధ్యాయులు వెంకమ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకమ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమగు కృత్యాలు చేయడానికి, కృత్య పత్రాలు ప్రింటింగ్ తీయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని దీనిని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. అనంతరం దాత దశరథ రాజ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని కోరారు. పాఠశాల కమిటీ సభ్యులు దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుర లక్ష్మి, సురేషు, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు సురేషు, నరేష్, తులసి కృష్ణ, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు  పాల్గొన్నారు

# ఏర్పేడు బీసీ వసతి గృహంలో ముస్తాబు కార్యక్రమం పరిశీలన

## - ఆకస్మిక తనిఖీలో సంతృప్తి వ్యక్తం చేసిన సంక్షేమ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు :

మండలంలోని బీసీ సంక్షేమ వసతి గృహాన్ని శనివారం ఉదయం జిల్లా బీసీ సంక్షేమం మరియు సాధికారత అధికారి యం. భరత్ కుమార్ రెడ్డి, తిరుపతి సహాయ బీసీ సంక్షేమ అధికారిణి జ్యోత్స్న ఆకస్మికంగా తనిఖీ చేశారు.మూడవ శనివారం సందర్భంగా శనివారం  ప్రారంభమైన ముస్తాబు కార్యక్రమం అమలును పరిశీలించిన అధికారులు, కార్యక్రమ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి, ఆరోగ్యకర జీవనశైలి పాటించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన అధికారులు, పాఠశాలల్లో అమలవుతున్న వంద రోజుల పాఠ్య ప్రణాళిక ప్రకారం క్రమశిక్షణతో చదివి ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించాలని హితవు పలికారు. ఈ తనిఖీ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లా వెంకటేశ్వర్లు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం..!

### - ప్రజా దర్బారులో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశాలు..

### - ప్రజా సమస్యల పరిష్కారం పట్టించుకోని అధికారులు..

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:






నియోజకవర్గకేంద్రం, మండలంకేంద్రమైన చంద్రగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం మందిరములో శనివారం ఉదయం 10 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో అమర్నాథ్ రెడ్డిఆధ్వర్యంలోఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు సమస్యలపై ఏకరువు పెట్టారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులకు నెలల తరబడి చెబుతున్నా పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రజాదర్బారులో సమస్యలపై ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్తే, ఎమ్మెల్యే ఆదేశాలుఇచ్చిన అధికారులు సమస్యలు పరిష్కరించకపోవడం ఏమిటంటూ మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు గౌరవం లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ఆగ్రహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి ప్రగతి, ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులకు తెలియజేశారు.

**ప్రజాప్రతినిధులకు నమాచారం లేకుండా మెగా పీటీఎం నిర్వహిస్తారా..?**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన మెగా టీచర్స్-పేరెంట్స్ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా ఎలా నిర్వహిస్తారంటూ ఎంపిటిసిలు ఎంఈఓ లలిత కుమారిని నిలదీశారు. కనీస సమచారం లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించడంపై మండిపడ్డారు. విద్యాశాఖలో ఎలాంటి కార్యక్రమాలు జరిగిన ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని, గతంలో కూడా సభ దష్టికి తీసుకొచ్చినా అధికారుల్లో మార్పు రాలేదని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులు అంటే అధికారులకు లెక్కలేదా అంటూ సభ్యులు సమావేశాన్ని వాకౌట్ చేయసేందుకు యత్నించారు. ఎంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి కలుగజేసుకుని ఎంఈఓ లలిత కుమారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి పొరబాట్లకు తావులేకుండా చూడాలన్నారు.

**- ఎమ్మెల్యే ఆదేశించినా లెక్కలేకుండా వ్యవహరిస్తున్నారు.**

ఇటీవల ఐతేపల్లి, అగరాలలో నిర్వహించిన ప్రజాదర్బారు కార్యాక్రమంలో అగరాల జగనన్న కాలనీలో పేరుకుపోయిన సమస్యలపై ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లినట్లు సర్పంచ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెలే ఆదేశించారని, అధికారులు ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించకపోవడం ఏమిటంటూ మండిపడ్డాడు. పంచాయతీలో విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, ముస్లింల స్మశాన వాటికకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అంచనాలు ఇవ్వాలని కోరినా ఏఈ పట్టించుకోలేదన్నారు.

**- నమస్యలపై ఏకరువు పెట్టిన నభ్యులు..**

మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు సభ దష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో నిర్మించిన సచివాలయం, సీసీ రోడ్ల బిల్లులు మంజూరు చేయకుండా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని సర్పంచ్ భాస్కర్ రెడ్డి సభ దష్టికి తీసుకెళ్లారు. ఏ.రంగంపేటలో 32ఏళ్ల పాటు ఏకగ్రీవ సర్పంచ్‌గా పనిచేసిన సిద్ధారెడ్డి వెల్‌నెస్, ఆర్‌బికే సెంటర్‌లకు తన భూమిని దానంగా ఇచ్చారని, ఇప్పటి వరకు పనులను పూర్తి చేయాలనేదని ఎంపిటిసి భోస్ చంద్రారెడ్డి అన్నారు. ఆయన మృతి చెందేలోపు వాటిని పూర్తి చేయాలని కోరారు.మూలపల్లి చెరువు నిండడంతో గ్రామస్తులకు రాకపోకలు ఆగిపోతున్నాయని సర్పంచ్ రాగిణి తెలిపారు. కొత్తపేటలోని జనావాసాల్లో మద్యం దుకాణం నిర్వహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపిటిసిలు నుజ్రత్, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, మాధవ రెడ్డిలు తెలిపారు. మరో సమావేశంలో లోపు సమస్యలను పరిష్కరించకుంటే సభను బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అమర్‌నాథ్ రెడ్డి, చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్. గౌస్ బాషా,కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు ,ఈవో ఈ ఆర్ డి వెంకటరత్నం,పంచాయతీ కార్యదర్శిచంద్రశేఖర్ రెడ్డి, కొట్టాల చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీటీసీలు,సర్పంచులు, ఇతరశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన పవన్ కుమార్

### - సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల సమస్యలపై వినతిపత్రం



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం దార్శనీకుడు, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పవన్ కుమార్ అయ్యప్ప మండల దీక్ష పూర్తి చేసి శబరిమలై దర్శనం చేసుకొని తిరిగివచ్చిన సందర్భంగా, తొలి అయ్యప్ప స్వామి ప్రసాదాలను మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పవన్ కుమార్ తెలిపారు.

**వరదయ్యపాలెం మండల సమస్యలపై ప్రత్యేక వినతి**

సమావేశంలో వరదయ్యపాలెం మండలంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ లోపాలు, పరిశ్రమలకు ప్రతిరోజూ వెళ్లే కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సత్యవేడు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ఈ విషయాలపై మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరలో చేపడతామని హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్ వెల్లడించారు.

## విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలి

ప్రజాభూమిప్రతినిధి - నగరి



విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలని నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలలో ఆయన నిర్వహించారు. పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి, వ్యవస్థాపక అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. పర్యావరణంలోని సహజ వనరులను సక్రమంగా వినియోగించుకుని ప్రతి ఒక్క ఇంటి నుండి ఒక వ్యవస్థాపకుడు తయారవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు రామరాజు, విఎల్ బాబు, పద్మజ, నాదముని, కే బాబు, అనిత, మురళి, శైలజ, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుచానూరులో అన్నదానం

**- నర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అన్నదానం**

**- శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీన్సులతో సేవా కార్యక్రమం కొనసాగింపు**

ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు :



తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్‌లో సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన



ఈ సేవా కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ అన్నదానంలో భాగస్వాములయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడా వసతులు, కూర్చునే ఏర్పాట్లు పంచాయతీ సిబ్బంది సమన్వయంతో సమర్థంగా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, అన్నదానం మహాదానమని, శ్రీ పద్మావతి అమ్మవారి కృపతో ఈ కార్యక్రమాన్ని ప్రతి శనివారం నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల్లో భక్తి భావనతో పాటు సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్న ఈ కార్యక్రమం మరింత మందికి ఆదర్శంగా నిలుస్తోందని భక్తులు అభిప్రాయపడ్డారు.

## బోధనోపకరణాలు విరివిగా ఉపయోగించండి


### -క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య



ప్రజా భూమి ప్రతినిధి - తొట్టంబేడు మండలం లోని శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం, గుండేలుగుంట నందు నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం మూడవ సెషన్ లోని బోధన అభ్యసన సామాగ్రి తయారీ సెషన్ నందు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉపయుక్తకరమైన బోధనోపకరణలు, వివిధ టిఎల్ఎం వర్కింగ్ మోడల్ లు తయారు చేసినటువంటి ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేసి తరగతి గదిలో పిల్లలకు ఉపయుక్తకరమైన టిఎల్ఎం విరివిగా ఉపయోగించాలని క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మునితిరుమలయ్య కోరారు. ఇందుకుగాను ప్రత్యేక వనరులు, మెటీరియల్ అందుబాటులో ఉంచిన ప్రధానోపాధ్యాయులు ,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ కవర్లు నిషేదిద్దాం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



ప్లాస్టిక్ కవర్లు నిషేదిద్దాం అని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛత హి - సేవ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ పట్టణ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ మైక్రాన్‌లతో తయారయ్యే ప్లాస్టిక్ కవర్ల వాడకం అనారోగ్యాన్ని తెచ్చిపెడుతుందన్నారు. అదిగాక ఆ ప్లాస్టిక్ మట్టిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. ఈ కారణంగా అది వర్షపు నీటిని భూమిలోకి పంపకుండా అడ్డుపడుతుందన్నారు. దీంతో ఉష్ణోగ్రత పెరుగుతుందన్నారు. అదేకాకుండా మురుగునీటి కాలువల్లో పలుచోట్ల కవర్లు అడ్డుపడటంతో మురుగునీరు ముందుకు సాగక మురుగునీటి వ్యవస్థకూడా దెబ్బతింటుందన్నారు. ప్రజలు దీనిపై అవగాహన పెంచుకొని ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డసంచులు వాడాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో మేనేజర్ శేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయశంకర్, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, సీవోలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## బాల్‌బాడ్మింటన్‌లో నగరి విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమిప్రతినిధి - నగరి

ఎస్‌జీఎఫ్ అండర్ 14 జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ ఎంపిక పోటీల్లో నగరి మండలం నాగరాజకుప్పం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనభరిచారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నజి.చరణ్, ఎన్.దీపిక, ఎన్.డిల్లికళ్యాణి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎ.పద్మనాభ రాజు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.గోపిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్పీ సుబ్బరాయుడును కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

సత్యవేడు నియోజకవర్గంలో శాంతి భద్రతలు పరిరక్షణపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సత్యవేడు నియోజకవర్గం తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతంగా ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో జరిగే చిన్న చిన్న గొడవలను సామరస్యంగా పరిష్కరించాలని, లేదా చిన్న సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేయాలని ఎమ్మెల్యే, ఎస్పీ ని కోరారు. అలాగే కుల, మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించి నియోజకవర్గ ప్రశాంతంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన వినతులకు ఎస్పి సుబ్బరాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు.

## ధ్యాన సాదన ఏకాగ్రతను అలవరుస్తుంది

ప్రజాభూమిప్రతినిధి - నగరి




ధ్యానసాధన ఏకాగ్రతను అలవరుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుందని, ఆలోచనలను నియంత్రించే శక్తి ధ్యానానికి ఉందన్నారు. ధ్యానంతో ఏకాగ్రత అలవడుతుందని తద్వారా చదువు విష్యంలో అత్యధిక ధ్యాస ఉంచగలుగుతారన్నారు. ధ్యానం చేయడాన్ని విద్యార్థులు అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ రాజు, అధ్యాపకులు రేవతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆకు తోట వీధిలో త్రాగు నీటి చేతి బోరు పంపుకు మరమ్మతులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని ఆకుతోట వీధి నందు గత కొంతకాలంగా త్రాగు నీటి చేతి పంపు మరమ్మతులకు గురై నీరు రాకుండా వృధాగా ఉంది. నీటికీ అంతరాయం కలిగినప్పుడు ఆ చేతి పంపు ద్వారా ఆ ప్రాంత వాసులు నీటిని వాడుకునే వారు. ఆ బోరు పని చేయడం లేదని కొంత మంది ప్రజలు కోట ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథంలో వెంటనే స్పందించిన ఎంపీడీవో దిలీప్ కుమార్ సూచనలతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్ ఆధ్వర్యంలో బోర్ మెకానిక్ రవి వారి సిబ్బంది శనివారం ఆ బోర్ పంపును మరమత్తులు చేసి నీటిని అందించారు. ఈ సందర్భంగా ఆకు తోట వీధి నివాసులు ఎంపీడీవో దిలీప్ కుమార్ కు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్ కు, బోర్ మెకానిక్ రవికి కృతజ్ఞతలు తెలిపారు...

## సూళ్లూరుపేట రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం :



సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వరదయ్యపాలెం మండలం తహసీల్దార్ సుధీర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2025-2028 కాలానికి మూడు సంవత్సరాల పదవీకాలానికి ఆయనను ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడంపై రెవెన్యూ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్‌లో ఎన్నికైన వివిధ విభాగాల సభ్యులు సుధీర్ రెడ్డిని పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాబోయే మూడేళ్లలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను గుర్తించి, ఉన్నతాధికారుల చొరవతో పరిష్కార మార్గం సుగమం అయ్యేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవ ఎన్నికైన సందర్భంగా వరదయ్యపాలెం మండలం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సుధీర్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి, ఉద్యోగుల సంక్షేమానికి సమర్థ నాయకత్వం అందిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## బినామీ పట్టాలను రద్దు చేసి ప్రభుత్వ భూములు పేదలకు ఇవ్వాలి

### - సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య

ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్ రూరల్ :



శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు రెవిన్యూ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు ఆ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి పేదలకు ఇవ్వాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు రెవిన్యూ అధికారుల అండదండలతో స్థానికేతరులకు డీకేటి పట్టాలను మిట్రీ పట్టాలుగా మార్చేస్తున్నారు అన్నారు దీనితోపాటు ఫ్యాక్టరీల ముసుగులో ప్రభుత్వ భూములను గుంజేస్తున్నారన్నారు ఈ భూములను అధికార పార్టీకి చెందిన నాయకులు కొంతమంది రాపూర్ వాసులకు ఉద్దలు పంటకు విక్రయించే వారన్నారు ఈ రెవిన్యూలో స్థానికేతల పట్టాలు రద్దుచేసి స్థానికులకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు సర్వేనెంబర్ 433/1 లో 2.55 ఎకరాలు స్థానికేతరుల ఆక్రమణలో ఉంది ఇదే కాకుండా సర్వే నంబర్ 433/2 లో 2.30 సెంట్లు భూమిలో గత 45 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి పోలమ్మ జయరామయ్య పొలాన్ని రెవిన్యూ అధికారుల అండదండలతో సాగులో ఉన్నటువంటి వారి భూమిని స్థానికేతరులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది దీనిపై స్థానిక జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి జయరామయ్యకు న్యాయం చేయాలని కోరారు వెంటనే రెవెన్యూ అధికారులు వారి పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా స్థానిక ఆర్డిఓ స్పందించి ఈ రెవిన్యూ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఎర్రజెండాలు నాటి మేమే పంచుతామన్నారు

## నేడు జాతీయ పల్స్ పోలియో

ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు :

జిల్లాలోని 0నుంచి5 సంవత్సరాల లోపు చిన్నారులను పోలియో రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం 2025 డిసెంబర్ 21 నుంచి 23వ తేదీ వరకు జరగనుంది.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేయనున్నారు. ఒక్క పిల్లవాడు కూడా మిస్సవకుండా పోలియో చుక్కలు వేయించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఎం.ఆర్.పల్లి, పట్టణ ఆరోగ్య కేంద్రంలో డిసెంబర్ 21వ తేదీ ఉదయం 7 గంటల నుంచి పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు కోరారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు పిచ్చాటూరు జెడ్పీ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

పిచ్చా టూరు జడ్పీ హైస్కూల్ స్కూల్ కు చెందిన విద్యార్థినులు స్వాతి, మాన్విత సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని హై స్కూల్ హెడ్‌మాస్టర్ గిరి ప్రకాష్ తెలిపారు. ఈ విజయానికి మార్గదర్శకత్వం వహించిన ఎనిమిదవ తరగతి గైడ్ టీచర్ భారతి సేవలను ఆయన అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు పిచ్చాటూరు ఎంఈఓ డాక్టర్ హేమమాలిని ధ్రువీకరణ పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# నేడు జననేత జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



ప్రజాభూమి,పులివెందుల

ఆదివారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఉదయం 07:00 గంటలకు స్థానిక భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో సర్వమత ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమం, తదు పరి 08:00 గంటల నుంచి మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఉదయం 11:00 గంటలకు పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం, అనంతరం మధ్యా హ్నం 12:00 గంటల నుంచి పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు, పార్లమెం ట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి , వైఎస్ మదన్ మోహన్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి , దుష్యంత్ రెడ్డి తదితరులు పాల్గొ న్నట్లు వారు తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదాన మెగా శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీ

### డాక్టర్ ఏ ఉమామహేశ్వర్ కుమార్

ప్రజాభూమి,కడప సిటీ:



శనివారం ఉదయం జిల్లా ఆరో గ్య శాఖ అధికారి డాక్టర్ ఏ ఉ మామహేశ్వర్ కుమార్, కడప పట్టణ పరిధిలో ఉన్న పీహెచ్సీ డాక్టర్లు, నర్సులు ఆశా వర్కర్లు కలిసి 21-12-2025 వ తేదీన జరగబోయే పల్స్ పోలియో కా ర్యక్రమంపై ప్రజలలో ప్రజల్లో అ వగాహన కల్పించుటకు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయ ం నుండి ర్యాలీని ప్రారంభించి 0నుండి5 సంవత్సరముల లో పు పిల్లలందరికీ పోలియో చు క్కలు వేపించాలని,స్లొగన్స్ ద్వ రా ప్రజలకు అవగాహన కల్పి స్తూ, ఐ టి ఐ రింగ్ రోడ్డు వరకు ర్యాలీనిర్వహించడం జరిగింది. అక్కడ సిబ్బంది అంతా మాన వ హారముగా ఏర్పడి పల్స్ పో లియో కార్యక్రమం పై ప్రతిజ్ఞ చే యించడం జరిగినది.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్య ఆరోగ్యశాఖ కార్య లైయ పు వైద్య సిబ్బంది పాల్గొన్నా రు.

## సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విధ్యార్థుల ప్రతిభ


ప్రజాభూమి, వేంపల్లె



కడపలో శనివారం జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వేంపల్లి తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన ప్రయోగానికి (ఎక్స్పర్మెంట్) మొదటి బహుమతి రావడం సంతోషదాయకమని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థులు పరమేశ్వర్ రెడ్డి మరియు ఫాజిల్ లు కలిసి పరిశ్ర మల నుండి వెలువడే కార్బన్ ని శుద్ధి చేసి వాతావరణం లోకి పంపే పరికరాన్ని తయారు చేశారు. వారు తయారుచేసిన ప్రయోగం అక్కడికి వచ్చిన వారందరి దృష్టిని ఆకర్షించడం జరిగిందని, న్యాయ నిర్ణేతలు వీరు తయారుచేసిన ప్రయోగం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరం అని తెలియజేస్తూ వారు తయారు చేసిన ప్రయోగాన్ని మొదటి ఎంపికగా పేర్కొనడం జరిగింది. ఈ ప్రయోగానికి సహకరించిన పాఠశాల సైన్సు ఉపాధ్యాయులను మరియు ఆసక్తితో తయారుచేసిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. సైన్స్ ఫెయిర్ లో పాఠశాల పేరును జిల్లాస్థాయిలో ఇనుమడింపజేసిన సైన్సు ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను ఉపాధ్యా యులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు. ఉపాధ్యాయుల సూచనలు సలహాలతో భవిష్యత్తులో మానవాళికి మరియు సమాజానికి ఉపయోగపడే మరిన్ని ప్రయోగాలు తయారు చేయాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ ఫెయిర్ లో మొదటి బహుమతి సాధించడం గర్వంగా ఉందని, ఇందుకు సహకరించిన హెచ్ఎం మరియు సైన్స్ ఉపాధ్యాయులకు వందనములను విద్యార్థులు తెలియజేశారు.

## అంగన్వాడి కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు హిందూపురం మున్సిపాలిటీ, హిందూపురం రూరల్ , చిలమత్తూరు,లేపాక్షి మండల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ వరలక్ష్మి తెలిపారు. ఈ నెల 22 నుండి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రాజెక్టు పరిధిలో ఒక కార్యకర్త, 12 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. 30వ తేదీ ఐదు గంటల వరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, చివరి తేదీ దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులు స్వీకరించడం జరగదన్నారు. ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా చేపడతామని మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హతలు, నియమ నిబంధనలు తప్పనిసరిగా అభ్యర్థులు కలిగి ఉండాలని, ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాలకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని మడ్డిపల్లి గ్రామం నందు శనివారం జార్ఖండ్ కు చెందిన అబ్బాయి పూర్ణి హోన్ హోగా కరెంటు షాక్ తగిలి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మడ్డిపల్లి గ్రామంలో కరెంటు ఫోల్స్ ఆర్డిఎస్ఎస్ నిమిత్తం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగలడంతో అతడిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

ఇతని వయసు 21 సంవత్సరాలని పోలీసులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

# పాత శివాలయ ధర్మకర్తల పదవీకాలం పూర్తి

## గత అభివృద్ధిపై విలేకరులు సమావేశం





ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, పాత శివాలయం. 20-12-2025 ధర్మకర్తల మండలి పదవీకాలం పూర్తయిన సందర్భంగా దేవస్థానం వారిచే విలేకరి సమావేశం ఏర్పాటు చేసి రెండేళ్ల కాలంలో దాతల సహాయంతో ఈవో షణ్ముగం.. దేవస్థానం పాలక మండలి. బొమ్ము మధు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చైర్మన్ ఆలయ అర్చకులు మరియు సిబ్బందితో కలిసి చేసినటువంటి అభివృద్ధి పనులు గురించి తెలిపారు.

1.ప్రధాన ద్వారం రాజగోపురం దగ్గర చేసినటువంటి అభివృద్ధి.



2.ఆలయ శుభ్రత వ్యవహారంలో కాళ్లు కడుక్కునేది బయట ఏర్పాటు చేయడం గురించి.

3.దేవాలయ ఉత్సవాల గురించి బయట జనాలకు తెలిసే విధంగా ప్రచారం చేయడం.. సుమారుగా 4 లక్షల రూపాయల నిధులతో ఆలయ అర్చకులు నాగరాజు శర్మ మరియు దాతల సహకారంతో అమ్మవారి ఆలయానికి లోపల బయట ఇత్తడి తాపడం.

5.ఉత్సవ మూర్తులు మరియు ఉత్సవ మూర్తుల గదిని ఏర్పాటు చేయుట.

6.సుమారుగా మూడు లక్షల రూపాయలనిధులతో అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు మురళీధర నంబూద్రి మరియు దాతల సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయానికి ఇత్తడి తాపడం.అలాగే ప్రత్యేక పూజలు ఉత్సవాల్లో భక్తులకు ఎక్కడ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు అన్నీ కూడా చేసి దేవాలయ ప్రతిష్టను పెంచే విధంగా చర్యలు తీసుకుని అభివృద్ధి చేయడానికి మా వంతు సహకారం అందించడమైనది అని ఆలయ.

కార్యనిర్వహణాధికారి నటరాజ్ షణ్ముగం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొమ్ము మధు , ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సభ్యులు రాంపిళ్ళ వాసు.. చంద్ర శేఖర్.. నాగోతి విజయ నిర్మల .. కామినేని కోమల . కుమారి ఏనుగుల దుర్గా భవాని .జూలూరు సౌజన్య శ్రీ లక్ష్మిగారు వారి సమక్షంలో ఆలయ అర్చకులు రాచకొండ నాగరాజుశర్మ , అభిషేకపండిత్ శ్రీ కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ , సహాయక శ్రీ నాదెళ్ళ లక్ష్మి రాఘవేంద్ర శర్మ మరియు ఆలయ సిబ్బంది వారి అధ్వర్యంలో జరిగినవి.

## మోర్సపూడి గ్రామ అభివృద్ధికి రూ.20 లక్షలు

### ప్రజలకు భరోసా ఇచ్చిన మంత్రి కొలుసు పార్ధసారథి

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు:



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి తెలిపారు.మోర్సపూడి గ్రామ పర్యటనలో గ్రామస్తులు డ్రైనేజీ, తాగు నీరు, శానిటేషన్, చెట్లు, ఇంటి స్థలాల పట్టాల సమస్యలను మంత్రివర్యులకు తెలియజేయగా వెంటనే స్పందించారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. అలాగే సుమా రు 100 మంది ఇంటి స్థలాల పట్టాల సమస్యను త్వరలో పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. గ్రామ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. సమస్యలకు స్పం దిం చిన మంత్రివర్యులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి విరాళం

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ప్రతిరోజు జరుగు నిత్య అన్నదానమునకు తప్పేట ఒబాయపల్లి గ్రామం (టి.ఓ.పల్లె) చాపాడు మండలం, వైయస్సార్ కడప జిల్లా వాస్తవ్యులు లింగారెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి వీరి ధర్మ పత్ని సురేఖ లు శ్రీ స్వామివారి నిత్య అన్నదానమునకు లక్ష రూపాయలు విరాళమును ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య కు అందజేశారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వి.కేసరి స్వామి, ఉపప్రధాన అర్చకులు వి.రాజా స్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి లు శ్రీ వీరాంజనేయ స్వామి వారిని ప్రత్యేక దర్శనములు చేయించి, వేద మంత్ర ములతో తీర్థ ప్రసాదములు, శేష వస్త్రములు ఇవ్వడం జరిగింది.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### –ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య

ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి




నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పె క్టర్ ఎ. మస్తానయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని, ప్రజలు వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్య తగా పాల్గొనాలని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పర్యావరణ సంరక్షణ, మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వాయు కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ,మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### –వైద్యాధికారులు

ప్రజాభూమి ప్రతినిధి,ఆగిరిపల్లి

ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు గ్రామాల ప్రాథమిక వైద్యశాలల వైద్యాధికారులు డాక్టర్ జగన్మోహన్‌రావు, డా.బి. సునంద కుమారి, డా. మంజుల దేవి మాట్లాడుతూ తమ ప్రాథమిక వైద్యశాలల పరిధిలోని గ్రామాలలో ఇప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వరకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఆగిరిపల్లి ప్రాథమిక



వైద్యశాల పరిధిలో 15 పోలియో బూతులు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ జగన్మోహన్‌రావు తెలిపారు. అలాగే తమ వైద్యశాల పరిధిలో 16 బూతులు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ మంజుల దేవి పేర్కొన్నారు. డాక్టర్ సునంద ఈదర ప్రాథమిక వైద్యశాల పరిధిలో 10 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పోలియో కేంద్రాలతో పాటు మొబైల్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ఆయా గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ప్రాణాంతకమైన పోలియో వ్యాధి నుండి రక్షించాలని వైద్యాధికారులు విజ్ఞప్తి చేశారు. పోలియో చుక్కలు పిల్లలకు శాశ్వత అంగవైకల్యం కలిగించే వ్యాధిని అడ్డుకుంటాయని, సమయానికి పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సమాజం పూర్తిగా పోలియో రహితంగా మారేందుకు దోహదపడుతుందని వైద్యాధికారులు తెలిపారు.



## విద్యార్థులు సమాజహితం కోసం పాటుపడాలి

-చట్టాలపై అవగాహన ఎంతో అవసరం

-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరనాథ శర్మ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగింది సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరనాథ శర్మ సూచించారు. శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర ఎల్.ఆర్.జి. మెమోరియల్ ఆడిటోరియంలో పబ్లిక్ స్కూల్, విద్యాలయం, జూనియర్ కళాశాల విద్యార్థులకు రాజ్యాంగం, చట్టం, హక్కులు మరియు విధుల పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహరనాథ శర్మ విద్యార్థులకు రాజ్యాంగం, చట్టం, హక్కులు మరియు బాధ్యతల గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎలా ఉపయోగించుకోవాలి, ఎలా రక్షించుకోవాలి, మన బాధ్యతలను బాధ్యతలను అని అవగాహన కల్పించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ విధంగా నచ్చిన విద్యారంగాన్ని ఎంచుకొని అందులో ప్రావీణ్యం సంపాదించి సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అంతకు ముందు ఎల్.ఆర్.జి. పబ్లిక్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యాసంస్థల కార్యదర్శి బాల సుందరం హైకోర్టు న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి, విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు సుధా, కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్, పరిపాలనాధికారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జోరుగా చెరువు మట్టి తరలింపు

-ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అధికారుల అధికారిక అనుమతులతో పంట పొలాలకు మాత్రమే వినియోగించాల్సిన చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని చౌళూరు చెరువు నుండి జెసిబి, ట్రాక్టర్ లను ఏర్పాటు చేసి చెరువు మట్టిని ప్రైవేటు వ్యక్తులు ఇష్టారాజ్యంగా తరలిస్తుంటే ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమాచారం తెలిసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. హిందూపురం రూరల్ మండలంలోని చౌళూరు గ్రామంలోని చెరువులో మట్టిని భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్నారు. రోజూ జేసిబితో తోడి ట్రాక్టర్ ట్రిప్‌కు రూ.600 చొప్పున అమ్ముకుంటున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిరంతరాయంగా మట్టి తోడుతుండటంతో చెరువులో ఎక్కడికక్కడ భారీగా గోతులు ఏర్పడుతున్నాయని, వాన కాలంలో గ్రామస్తులకు, పశువులకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. గ్రామ చెరువులో సాగిస్తున్న మట్టి దందాపై అధికారులకు చెప్పినా చర్యలు తీసుకోవడం లేదన్నారు. మట్టి అమ్ముకునేందుకు అనుమతులు తీసుకోకుండా, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా మట్టి మాఫియా లక్షలు అర్జిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ సమీపంలో ఉన్న పెన్నా నదిలో రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను కూడా తరలిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇంత అక్రమం జరుగుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంలో అసలు రహస్యం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు మట్టి తరలింపుకు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

## రామరాజు కాటన్ వస్త్ర దుకాణంను ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు



**ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**

జంగారెడ్డిగూడెం పట్టణంలో నూతనంగా ప్రారంభమైన రామరాజు కాటన్ వస్త్ర దుకాణాన్ని శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాన్ని సందర్శించి వస్త్రాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ,"స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే ప్రజలకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయి" అని తెలిపారు. రామరాజు కాటన్ వస్త్ర దుకాణం విజయవంతంగా అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవం..

**ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు**



పాలకొల్లు మున్సిపాలిటీ పట్టణ పరిధిలో గల జీవీఎస్ విఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల లో జాతీయ గణిత దినోత్సవ పురస్కరించుకొని గణితములో ప్రతిభ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు గెలుపొందినటువంటి విద్యార్థులకి సర్టిఫికెట్ మరియు మెమెంటోస్ అందజేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి ఎం వీరాస్వామి మరియు పాఠశాలకు ప్రముఖ దాత అయినటువంటి సంగినిడి వెంకట రంగారావు ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గణితం యొక్క ప్రాముఖ్యత చిన్నతనము నుంచి గణితం పట్ల ఆసక్తి పెంచుకొని చదువుకున్నట్లయితే భవిష్యత్తులో మంచి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని అలాగే శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసుకున్న ఈ కార్యక్రమంలో ఆయన యొక్క జీవిత విశేషాలను ప్రతిభాపాటవాలను వివరించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ గణితం మీద మనిషి జీవితం ఏ విధంగా ఆధారపడింది అనేది విద్యార్థులకు అర్థమయ్యేటట్లుగా చక్కగా వివరించడం జరిగింది ఇటువంటి పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను బయటకు తీసి వాళ్లను ఉత్సాహపరచడం ఎంతగానో ఆనందాన్నిస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. రోజా. లీల కుమారి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ స్కీమ్ వద్దు..ఉపాధి హామీ చట్టమే ముద్దు

**ప్రజాభూమి ప్రతినిధి,వేలేరుపాడు**



2025 ఉపాధి హామీ బిల్లు 197 ను ఉపసంహరించాలని,రాష్ట్రాల వాటా 10%నుండి 40% పెంచడాన్ని వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కారం వెంకట్రావు పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ మిషన్ పేరుతో ఉపాధి హామీ పథకానికి రామ్ రామ్ పలకనున్నారని పేర్కొన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి, ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. ఇప్పటివరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని (సప్లై ) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 22న నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా వామపక్షల పిలుపులో భాగంగా వేలేరుపాడు మండల కేంద్రంలో కూడా జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

## ఆశ్రమ పాఠశాలల ప్రైవేట్ టెండర్ రద్దుకు ఆదేశించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సరుకుల నాణ్యత పై ఫిర్యాదు చేసిన ఏపీటీఎఫ్.

**ప్రజాభూమి, బుట్టాయగూడెం.**



కోట రామచంద్రపురం ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలకు ప్రైవేట్ టెండర్ ద్వారా సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యతపై ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు చేసిన ఫిర్యాదుపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి స్పందించి, టెండర్ రద్దుకు ఆదేశించారు. ఈనెల 17వ తేదీన ఎస్ టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో పర్యటనలో భాగంగా కోటరామచంద్రపురం ఐటిడిఎ సందర్శించిన సందర్భంలో ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు బొర గం రెడ్డిదొర, కోర్ససతీష్, బుట్టాయగూడెం మండల ప్రధాన కార్యదర్శి కరకం శ్రీనివాస్, వెట్టి రమణ, పి.కిరణ్, పి.సంజీవరెడ్డి, తదితరులు కలిసి ఆశ్రమ పాఠశాల లో ప్రైవేట్ టెండర్ కారణంగా నాణ్యత లేని సరుకులు, కూరగాయలు, పాలు, గుడ్లు పంపిస్తున్నారని, అవి కూడా సరైన సమయానికి రావట్లేదు అని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. టెండరుదారు నిర్వాకం కారణంగా వార్డెన్, ప్రధానోపాధ్యాయునితో పాటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వెంటనే ప్రైవేట్ టెండర్ రద్దు చేసి గిరిజన సహకార సంస్థకి సరఫరా బాధ్యతను అప్పగించవలసినదిగా వినతిపత్రం అందించారు. ఎస్ టి కమిషన్ చైర్మన్ కొన్ని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను స్వయంగా పరిశీలించచారు. కమిషన్ పరిశీలనలో కోడి గుడ్లు సైజు చిన్నవిగా ఉన్నట్లు, చింతపండు, కందిపప్పు అసలు నాణ్యత లేనివిగా గుర్తించినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందటం లేదని గిరిజన విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుంటే ఇలాంటివి జరగడం వలన ప్రభుత్వానికి మాయని మచ్చ అని ఎస్టి కమిషన్ అభిప్రాయ పడినట్లు వివరించారు. దీనితో ఎస్టీ కమిషన్ చైర్మన్ ప్రైవేట్ టెండర్ ను వెంటనేరద్దు చేయవలసినదిగా ఏలూరు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

**ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్**

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం పదిలం చేసుకోవచ్చని పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో మూడవ శనివారం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం వల్ల పరిసరాలు పరిశుభ్రత జరిగి దోమలు, వైరస్లు పెరగకుండా ఉంటాయని అన్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ కార్యదర్శి బివి ఝాన్సీ రాణి చదివి వినిపించిన ప్రతిజ్ఞ లో చదివి వినిపించినచైర్మన్ విజయ్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్య క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎంపీ చింతా అనురాధ



**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామంలోని నిమ్మకాయల చినరాజప్ప కళ్యాణ మండపంలో జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంతంగా క్రిస్మస్ జరుపు కోవడం డిసెంబర్ 25న ప్రపంచ పండుగని కొనియాడారు, ఈ కార్యక్ర మంలో కడిమి చిన్నంరాజు,జొన్నాడ శ్రీదుర్గా చిన్న , సరిపల్లి సర్పంచ్ గెడ్డం స్వరూప రాణి ,సత్యం కాపు,అంబికా శ్రీను, సలాది శివాజీ తదితరులు పాల్గొన్నారు ,

## రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ లో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ఎంపీ అంబికా

**ప్రజాభూమి,అనంతపురంప్రతినిధి**



జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శనివారం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ కేంద్రంగా నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల థీమ్స్ కింద 121 ఎగ్జిబిట్లు ప్రదర్శన కోసం విద్యార్థులు మరియు గైడ్ టీచర్లు తీసుకొని రావడం జరిగింది. ఈ ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ప్రారంభించారు. జ్యూరీ సభ్యులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు వ్యవహరించారు. ఇందులో భాగంగా బహుమతి ప్రధానోత్సవానికి హాజరైన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పుట్టిల్లు లాంటిదన్నారు. ఎలాంటి పిల్లల భవిష్యత్తునైన చక్కగా తీర్చిదిద్ద గలిగేది గురువులు మాత్రమేనని, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేలా కృషిచేయాలన్నారు. ప్రతి విద్యార్థి స్వశక్తితో ఎదిగేలా, నూతన ఆవిష్కరణలు చేసి దేశ ప్రగతిని నిర్దేశించేలా తయారవ్వాలని సూచించారు. విజేతలకును అభినందించారు. డిఈఓ ప్రసాద్ బాబు మాట్లాడుతూ కష్టపడే తత్వం గల ఎక్కువమంది ఉపాధ్యాయులు ఉండటం అనంతపురం జిల్లా విద్యాశాఖ చేసుకున్న అదృష్టమన్నారు. ఇప్పటివరకు జరిగిన సైన్స్ ఫెయిర్ లలో జాతీయస్థాయిలో సత్తా చాటిన ప్రాజెక్టులు ఈ జిల్లా నుండి ఉన్నాయని, విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా మరింతగా ఉపాధ్యాయులు కృషిచేయాలని, సైన్స్ ప్రగతిలో విద్యార్థులను భాగస్వామ్యులుగా చేయాలని తెలిపారు. సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ మాట్లాడుతూ సైన్స్ అభివుద్దే దేశాభివృద్ధి అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల వుంటే దేన్నైనా సాధించవచ్చని, సమస్యను గుర్తించుట, పరిష్కారాన్ని ఆలోచించుట, నూతన ఆవిష్కరణలు చేయుట శాస్త్రీయ విజ్ఞానంలో ఒక భాగమన్నారు. విద్యార్థులు ఆ దిశగా ప్రగతి సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. తదుపరి విజేతల జాబితాను పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రకటించారు. వీరిలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు థీమ్స్ సుస్థిర వ్యవసాయము, వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్లాస్టిక్, హరిత శక్తి, సమకాలీన సాంకేతికత, వినోద గణిత నమూనాలు, ఆరోగ్యం పరిశుభ్రత, నీటి పరిరక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు.

## డిగ్రీ కళాశాల లో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**




డిప్యూటీ కమిషనర్ ఏలూరు మరియు అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, భీమవరం వారి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈరోజు గంజాయి నాటుసారా మరియు డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పాలకొల్లు ఛా%శీ%బర్స్ డిగ్రీ కళాశాలలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీనిలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల వలన మానవుల ఆరోగ్యం మరియు మానసిక స్థితి పై కలిగే చెడు ప్రభావాలను మరియు సమాజంపై అవి ఎటువంటి దుష్ప్రభావాలు కలుగజేస్తాయో అవగాహన కల్పించినట్లు పాలకొల్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ఛైర్మన్,కే నరసింహ రావు,కళాశాల ప్రిన్సిపాల్, అడ్వయిజర్ మూర్తి, సీతారామారావు మరియు ఎక్సైజ్ ఎస్.ఐ., గోపు రఘు మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ర్యాలీ,ధర్నా

**ప్రజాభూమి, బుట్టాయగూడెం**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి దాని స్థానంలో వికసిత్ భారత్ అజీవిక మిషన్ – గ్రామీణ్ పేరిట కొత్త చట్టాన్ని తీసుకువస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిందని, ఈ బిల్లు చట్టం రూపం ధరిస్తే 11 కోట్ల మంది కూలీలు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. వికసిత్ భారత్ నినాదం వెనుక దాగిన అసలు ఉద్దేశం ఉపాధి హామీని హక్కుగా కాకుండా ఒక పథకంగా మార్చి ఆచరణలో నీరుగారిచే చర్యకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని తెలిపారు.సంఘ నాయకులు కారం రాఘవ, తగరం బాబురావులు మాట్లాడుతూ ఉపాధి చట్టం పనులలో ఎట్టి పరిస్థితులలో యంత్రాలను వాడరాదని, ఉపాధి కూలీలతోనే పని నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు,టెంట్లు, కూలీలు త్రాగటానికి చల్లని మజ్జిగ ఏర్పాటు చేయాలని అన్నారు. డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో భూషణం, బి శ్యాంబాబు, బన్నే వినోద్, దాడి మారయ్య, పాయం పాయం మూకరాజు, గోగుల పండు, మామిడి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నవనీత కృష్ణుడు గా స్వామి వారి అలంకరణ

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహెూత్సవముల లో భాగంగా ఐదవ రోజున ఆలయ అర్చకులు శ్రీస్వామివారిని నవనీత కృష్ణుడు గా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాథ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేషు, మల్లవోలు సురేష్, గోనేటి నాగలీల, కాసాని శశిరేఖ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మామిడి బాబు, మాజేటి రాంబాబు, మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

## స్వచ్ఛతే దేశాభివృద్ధికి తొలి అడుగు:మంత్రి సుభాష్

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



స్వచ్ఛతే దేశాభివృద్ధికి తొలి అడుగు అని,స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా, స్వచ్ఛ ఆంధ్రా లక్ష్యం మన రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం పట్టణంలో బ్రాడీపేటలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడుతూమన ఊర్లు, పట్టణాలు, నగరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, వేరు వేరు డబ్బాలలో వేసే అలవాటు పెంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వం తరపున పారిశుధ్య కార్మికులకు అవసరమైన సదుపాయాలు, ఆధునిక పరికరాలు అందిస్తున్నామని కానీ ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల సహకారం లేకపోతే స్వచ్ఛత సాధ్యం కాదన్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలి. శుభ్రమైన ఆరోగ్యవంతమైన ఏపీ మన లక్ష్యం కావాలన్నారు.మన ఇంటి ముందు నుంచి మొదలుపెట్టి, మన వీధి, మన గ్రామం, మన రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రా కోసం మనమందరం కలిసి అడుగులు వేద్దాం అన్నారు.ఈ రోజు స్వచ్ఛతే రేపటి ఆరోగ్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం,మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, గరికపాటి సూర్యనారాయణ, కొమన వీర్రాజు, కడియాల రాఘవన్, నందూరి ఫణి కుమార్, ఏఎంసీ డైరెక్టర్ లు వినోద్,బలరాం, శ్రీహరి, కే హరిబాబు, కంచుమర్తి బాబురావు, గడి గోవిందు, బళ్ళ లక్ష్మి, రాజ్యలక్ష్మి కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత – ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం

**నెల్లిపాక హైస్కూల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలి**

**ప్రజాభూమి ప్రతినిధి ఏటపాక**



ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ భారత్ –స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నెల్లిపాక హైస్కూల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముచిక చంద్రయ్య మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రిచాలని , పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుని భాధ్యతఅని , ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రాష్ట్రం మొత్తం స్వచ్ఛాంధ్రగా మారుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య , పి ఈ టి లక్ష్మణ్ , రవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే.

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.**




**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**

మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే ఆద్య రాలని, ఆమె జీవితం ప్రతి మహిళకు ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురం లోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని , వారిలో దాగివున్న కళలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు.హాస్టల్ లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కళ్యాణి,మధులత,అనిత లు ఆటస్థలం, మరుగుదొడ్లు, హాస్టల్ నూతన భవనం, మున్సిపల్ త్రాగునీరు అందించాలని కోరారు. స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, గొల్లపల్లి కృష్ణ, ప్రిన్సిపల్ జె శైలజ, వైస్ ప్రిన్సిపల్ రేణుక దేవి, కొమరిన వీర్రాజు, కొండపల్లి విశ్వతేజ, గణేష్ శర్మ, శ్రీను, దుర్గాప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు ప్రసాద్, బొంతు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సుభాష్ ను సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

## భీమేశ్వర స్వామి సన్నిధిలో మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి.

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ విచ్చేసారు. ఈ మేరకు ఆయన శనివారం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారిని, మాణిక్యంబా అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆయనకి ఈసందర్భంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు. రామచంద్రపురం లో రెండు రోజులపాటు జరగనున్న గ్రామీణ విలేకరుల పునశ్చరణ తరగతులకు విచ్చేసిన ఆయన శనివారం సాయంత్రం ద్రాక్షారామం చేరుకుని మాణిక్యంబా సమేత భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు.